PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

304237

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	పోస్టుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సర చందా	26-00	31-20
అర్ధ సంవత్సరం	13-00	15-60
3 మాసములు	6-50	7-80

ఉదయం *** విజయవాడ మంగళవారం 13-2-1973 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 304, 6 పుటలు వెల 1 పైసలు ఎక్స్‌ప్రెస్ జుడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

చీపురుపల్లిలో పోలీసుకాల్పులు: ఐదుగురి మృతి

జిల్లా మేజస్ట్రేట్ పైన, పోలీస్ బృందం పైన ఆందోళనకారులు దాడిచేసినట్లు వర్తమానం

బాసరలో కూడా కాల్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి 12: శ్రీకాకుళంజిల్లా చీపురుపల్లిలో ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులపై పోలీసులు కాల్పులు జరపడంతో అయిదుగురు వ్యక్తులు మరణించినట్లు నేటి ఉదయం యిక్కడకు అధికారరీత్యా తెలియవచ్చింది.

ఈ సంఘటన నిన్న జరిగింది. కోపోద్రిక్తులయిన ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులు పోలీసులపైన, జిల్లా మేజస్ట్రేటుపైన దాడి చేశారని ఆ సందర్భంలో పోలీసులు కాల్పులు జరిపారని అధికార వర్తమానంలో పేర్కొనబడింది. ఈ సంఘటన వివరాలు అందలేదు.

శ్రీకాకుళం జిల్లాలోని బారువాలో గూడా పోలీసులు నిన్న కాల్పులు జరిపారు. అయితే ఎవరూ గాయపడలేదని తెలిసింది.

ఫిబ్రవరి 8 న టెలిపోన్ ఎక్స్చేంజిని తగులబెట్టిన సందర్భంగా ఒక విద్యార్థి నాయకుణ్ణి, మరో ఇద్దరిని పోలీసుస్టేషనులో నిర్బంధించి ఉంచగా 10 వేల మంది ఆంధ్ర ఉద్యమకారులు ఆ పోలీసు స్టేషన్‌ను చుట్టుముట్టారు.

ఈ సామూహిక దౌర్జన్యానికి దిగి పోలీసుల పైబడ్డారని పోలీసుల నుండి ఆయుధాలను లాక్కొనడానికి ప్రయత్నించారని చెబుతున్నారు.

ముందు లాఠీచార్జీ చేయగా ఫలితం లేనందున పోలీసులు కాల్పులు జరిపారట. రాళ్ల దెబ్బల వల్ల 8 మంది పోలీసులు గాయపడ్డారు. ఆ విద్యార్థి నాయకుణ్ణే నిన్న ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. ఆ సంగతి తెలియగానే ప్రజలు మధ్యాహ్నం 1 గంటనుంచి పోలీసు స్టేషన్ చూట్టూరా చేర ప్రారంభించారు. సాయంత్రం 6 గంటలయ్యేసరికి జనసమూహం సంఖ్య 10 వేలు అయింది.

చీపురుపల్లిలో నిన్న సాయంత్రం పెచ్చరిల్లిన జనసమూహం సోడా బుడ్లతోను, రాళ్లు, కర్రలతో దాడి చేసినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక పోలీసు సిబ్బందికి చెందిన ఎనిమిది మంది పోలీసులు గాయపడ్డారు.

చీపురుపల్లిలోని పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఒక విద్యార్థి నాయకునితో సహా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌లో పెట్టడానికి తీసుకువెళ్లారు. ఆందోళనకారులు పోలీసులను అటకాయించారు.

వేలాది ప్రజలు పోలీసు స్టేషన్‌కు వెళ్లి అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని కోరారు. చీపురుపల్లి తహసీల్దారు, ప్రత్యేక విధి నిర్వహణకై వచ్చిన పొందూరు తహసీల్దారు ప్రజలను సర్ది చెప్పడానికి విఫలయత్నం చేశారు.

ప్రజలు పెచ్చరిల్లి పోలీసు స్టేషన్ మీద తహసీల్దార్ల మీద దాడి చేశారు. పోలీసుల వద్ద గల ఆయుధాలు లాగివేసుకొనడానికి కూడా ప్రయత్నించినట్లు ఆరోపించబడింది.

పోలీసులను కర్రలతో కొట్టారు. సోడా బుడ్లు రాళ్లు విసిరారు. అప్పుడు పోలీసులు కాల్పులు జరిపారు.

చీపురుపల్లిలో నిన్న సాయంత్రం పోలీసుల కాల్పులు జరపడంతో ఈ ముగ్గురు నాయకులు నేడొక ప్రకటనలో పేర్కొంటూ ఆ పోలీసు స్టేషన్‌ను ఆక్రమించి, కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు తమ సంతాపం తెలియజేశారు.

ఈ ముగ్గురు నాయకులు రేపు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకోవలసి వున్నది. ఆ సమావేశం జరుగగానే శ్రీ కృష్ణమూర్తి నాయుడు శ్రీకాకుళం జిల్లాలోని చీపురుపల్లికి జయులుదేరి వెడతారు.

చీపురుపల్లిలో జరిగిన పోలీసు కాల్పులను ఈ ముగ్గురు నాయకులు నేడొక ప్రకటనలో ఖండించారు. కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు తమ సంతాపం తెలియజేశారు.

స్వతంత్ర యూత్ ఫోరం నాయకులఖండన

విజయవాడ, ఫిబ్రవరి 12: ఆంధ్ర స్వతంత్ర యూత్ ఫోరం నాయకులు శ్రీ పిన్నమనేని భూపతిరాయుడు, శ్రీ సి. వర సింహారావు నేడొక ప్రకటన చేస్తూ ఎటువంటి హెచ్చరికా లేకుండా చీపురుపల్లిలో కాల్పులు జరపడం పాశవిక చర్య అని పేర్కొన్నారు. అక్కడ నెలకొరిగిన ఆంధ్ర వీరులకు వీరు బాష్పాంజలి ఘటించారు. ఆంధ్ర పోలీసు అధికారులు ఈవాడిలా ప్రజలపై అమానుషంగా కాల్పులు జరపడం వారికే శ్రేయస్కరం కాదని హెచ్చరించారు.

ఆంధ్రప్రాంతంలో ఇంతటి రక్తపాతం జరుగుతున్నా ప్రధాని కిమ్మనకుండా వుండడం విచారకరమని ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రాష్ట్రాన్ని విభజించాలని మారణహోమాన్ని అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

గన్నవరం విమానాశ్రయం మూసివేత: ఆయిల్ కంపెనీ ఆఫీసు దగ్ధం

స్వకీయ విలేఖరి

గన్నవరం, ఫిబ్రవరి 12: నేటి తెల్లవారుజామున సుమారు 2.40 గంటలకు గన్నవరం విమానాశ్రయంవద్ద ఇండియన్‌ఆయిల్ కంపెనీ కార్యాలయం దగ్ధమైనట్లు నేటి ఉదయం తెలియవచ్చింది.

ఈ కార్యాలయం రాతిగోడలు పైన తాటాకు కప్పు కల్గియున్నది. పై కప్పు తోపాటు కార్యాలయంలోని రికార్డు, ఫర్నిచర్, ఇతర పరికరాలు మొత్తం పరశురామప్రీతి అయినాయి.

దీనిలోనే ప్రక్క భాగంలో ఫైర్‌సోర్‌మన్ శ్రీ సింగ్, విమానాశ్రయంలో గుమాస్తాగా పని చేస్తున్న శ్రీ సీతారామరాజు నివసిస్తున్నారు.

ప్రమాదం జరిగిన వేళలో వీరిరువురు నిద్రావస్థలో వుండగా నిప్పు పై నుండి శ్రీ సింగ్ పై పడగా ఆయన చేతి వ్రేళ్లు కాలాయి. నిద్రిస్తున్న ఇరువురు ప్రాణాలతో బయటపడ్డారు.

దగ్ధమైన కార్యాలయం దగ్గరలో రెండు పీపాలు దొరికినట్లు, ఒక దానిలో పెట్రోలు కూడా వున్నట్లు తెలుస్తున్నది.

నేటినుండి విమానాశ్రయం మూసివేయబడింది. లక్షణులకు తాళాలు వేశారు. పరిస్థితులు చక్కబడేవరకు మూసివుంచవచ్చునని అధికారులు అన్నారు.

ఆడిటర్ల బాయికాట్

ఈనెల చివరివరకు పొడిగింపు

విజయవాడ, ఫిబ్రవరి 12: ఆంధ్ర తెలంగాణా ఆడిటర్ల సంస్థయిన సంఘంవారు ఆదాయం పన్ను, వాణిజ్యం పన్నులు ఆఫీసులు, ట్రిబ్యునల్స్ బాయికాట్‌ను ఈనెల 28 వ తేదీవరకు పొడిగించాలని నిర్ణయించారు. తపాలా పనులు లేనందున, ఈనిర్ణయాన్ని తమ సంస్థీయులందరూగమనించి, అమలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతితో బసిరెడ్డి ప్రభృతుల చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సంఘానికి చెందిన ముగ్గురు నాయకులు శ్రీ పి. బసిరెడ్డి, శ్రీ మూర్తిరాజు, శ్రీ కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకుని ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి గురించి చర్చించారు.

వీరు ముగ్గురు రేపు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకోవలసి వున్నది. ఆ సమావేశం జరుగగానే శ్రీ కృష్ణమూర్తి

మద్రాసు - తిరుపతి విమానసర్వీసు రద్దు

మద్రాసు, ఫిబ్రవరి 12: ఆంధ్రప్రదేశ్‌లోని ఆందోళనకర పరిస్థితుల దృష్ట్యా మద్రాసు తిరుపతి మధ్య విమాన సర్వీసును నేడు రద్దు చేసినట్లు ఇండియన్ ఏర్—కైన్సు వారు ప్రకటించారు. పి. టి. ఐ.

కడప, ఫిబ్రవరి 12: ప్రత్యేకాంధ్ర ఉద్యమం సందర్భంగా మద్రాసునుండి డి. ఎం. కె. ప్రతినిధి వర్గం కడప జిల్లాలో పర్యటించనున్నట్లు తెలుస్తున్నది. ఫిబ్రవరి 14నతేదీ యూ ప్రతినిధి వర్గం సభ్యులు కడపలో మొదటి బహిరంగ సభలో ప్రసంగించగలరు. ఆంధ్ర డి. ఎం. కె. పార్టీ అభ్యర్థనపై యీ ప్రతినిధి వర్గం పర్యటించనున్నది.



ఆరురోజుల తర్వాత మద్రాస్ బాజీపేటల మధ్య రైళ్లు

విజయవాడ బిట్రగుంటలలో పనిపాటలు యింకా స్తంభించివున్న స్థితి

విజయవాడ, ఫిబ్రవరి 12: ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ఫలితంగా దక్షిణ భారత, ఉత్తర భారత దేశాల మధ్య రైళ్లు, రవాణా కూడా ఆరు రోజులపాటు పూర్తిగా స్తంభించిపోయింది. నిన్నటి నుంచి ప్రాంతీయ సైన్యం సహాయంతో కొన్ని సామాను రవాణా బండ్లను రైల్వే అధికారులు మద్రాసు బాజీపేటల మధ్య గూడూరు విజయవాడలమధ్య నడుపగలిగినట్లు తెలిసింది.

మద్రాసు బాజీపేటల మధ్య బొగ్గు, కొన్ని యితర నిత్యావసరవస్తువుల మాత్రం నడుపగలుగుతున్నారు. ఇదిలా వుండగా మరి కొన్ని మిలిటరీ స్పెషల్ రైళ్లు కూడా విజయవాడ చేరుకుంటున్నాయి.

తెనాలికి ఉత్తరంగా కొచ్చిచోట్ల రైల్వే సిబ్బంది గూడా పనులకు స్వస్థలాలనైనా వస్తున్నట్లు తెలిసింది. అయితే బిట్రగుంట, బెజవాడ యార్డులలో మాత్రం పని పూర్తిగా స్తంభించి పోయింది. ఆన్ని రకాల సిబ్బందిగల ప్రాంతీయ సైన్యంలో విజయవాడ రాత్రేరుల మధ్యని గూడా గూడ్సు బండ్లను నడపాలనే ప్రయత్నం జరుగుతున్నది.

ఈ ఆందోళన ఉధృతి ఫలితంగా 33దాకా గూడ్సు రైలు బండ్లు కొన్ని స్టేషన్‌లలో ఎక్కడివి అక్కడనే వుండి పోయాయి.

విజయవాడ రైల్వే స్టేషన్‌కు పోయే మార్గంలో నేడు కూడా యువకులు పికెటింగ్ చేస్తూనే వున్నారు.

నిన్న నాలుగు గూడ్సు రైలు బండ్లు బాజీపేట దాకా నడిచినాయి. విజయవాడ గూడూరుల మధ్య కూడా మూడు నడిచాయని తెలిసింది.

నేడు కూడా కనీసం 3 రైలు బండ్లైనా నడపవలసి ప్రయత్నం జరుగుతున్నది.

అయితే ఈలోగానే గుంగినేని వద్ద రైలు పూర్తిగా పైన కొన్ని ఫ్లిస్టేట్ల ఆందోళనకారులు తొలగించినట్లు కనుగొన్నారు.

—:o:—

"తెలంగాణాకు వ్యతిరేకంగా కుట్ర"

శీత సింగ్ లష్కరి హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 12: తెలంగాణ ప్రజాసమితి నగరశాఖ అధ్యక్షుడు శ్రీ శీతల్ సింగ్ లష్కరి ఈ విధంగా ప్రకటించారు. "తెలంగాణా" ప్రజల ప్రేయస్సుకు వ్యతిరేకంగా జరిగే కుట్రలు ఇక ఎంతమాత్రం సహించడం జరగదు. హైదరాబాద్‌ను భారత్ రెండవ రాజధాని చెయ్యడం లేదా ఆంధ్ర ప్రదేశ్ నాడులను సంతోషపెట్టడంకోసం దానిని స్వేచ్ఛా మండలం చెయ్యడం జరగగలదని వదంతులు ప్రబలంగా వున్నాయి. దీనివల్ల సమైక్యవాదం సంతృప్తిపడడం, విభజనోద్యమం ఆలస్యమవడం జరగవచ్చునేమోగాని ప్రత్యేక తెలంగాణా కోర్కె అది సాధింపబడేవరకు అలగారిపోదు"

తెలంగాణాలో నిరాహారదీక్షలు

హైదరాబాదు, ఫిబ్రవరి 12: తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలోను అయిదు జిల్లాలలో ఈ నెల 7 నుంచి 1650 రిలే నిరాహారదీక్షా శిబిరాలు నెలకొల్పబడినట్లు ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరం వారి ప్రకటనవల్ల తెలుస్తున్నది. ఈ నెల 18వ తేదీతో రిలే నిరాహారదీక్షల కార్యక్రమం తెలంగాణా మొత్తం మీద సమాప్తం అవుతుంది.

గ్రామ పంచాయితీలు, పంచాయితీ సమితులు, సమితి స్థాయి ఆఫీసర్లు, వెనకబడిన వర్గాలు ఈ కార్యక్రమంలో పూర్తిగా పాల్గొన్నట్లు వీరు వివరించారు.

రాజధానిలో

తెలంగాణా ప్రజాసమితి, విద్యార్థి కార్యాచరణ సమితి, సమాజవాది యువజనసభ సంయుక్త ఆధ్వర్యాన నేటి ఉదయం ఇక్కడ గన్‌పౌండరీ లోని హైదరాబాదు స్టేట్ బ్యాంకి ముందు సత్యాగ్రహం జరిగింది. పోలీసులు ఈ సందర్భంలో 10 మంది కార్యకర్తలను అరెస్టు చేశారు.

ప్రత్యేక తెలంగాణా కోరుతూ శ్రీ బి. వి. పద్మనాభన్ నేటికిఆరులోజులుగా గన్‌పార్కులో నిరాహారదీక్ష చేస్తున్నారు.

13 వ తేదీ రాత్రినుంచి కృష్ణాజిల్లాలో అన్ని రకాల మోటారు వాహనాలు బంద్

ఇతర జిల్లాలనుంచి రానివ్వరాదని జిల్లా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సమితి తీర్మానం

విజయవాడ, ఫిబ్రవరి 12 ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి మద్దతుగా ప్రయివేటు మోటారు వాహనాలు మినహా, అన్ని సిటీ బస్సులు లూరిస్టు బస్సులు ఫెర్రీవేదరు రవాణా బస్సులు, లారీలు, పబ్లిక్ టాక్సీలు, టెంపోలు, ఆటోరిక్షాలు ఈ నెల 13 వ తేది రాత్రి 12 గంటల నుంచి "బంద్" చేయడానికి. అనగా పైన చెప్పిన వాహనాలు రోడ్డుమీద నడవకుండా వుండటానికి కృష్ణా జిల్లా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఎక్షన్ కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ బోడుపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన నేటిఉదయం నటరాజ హోటల్‌లో సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఇతర జిల్లాలనుంచి కృష్ణా జిల్లాకు వచ్చే పై రకపు వాహనాలుకూడా రానీయకూడదని కూడా వారు నిర్మానించారు.

పై నిర్ణయాలను పూర్తిగా అమలుజరపడానికి తమలో సూకరించవలసిందిగా వివిధ ఆంధ్రోద్యమ సంఘాలవారిని, మిగతాజిల్లాల ట్రాన్స్‌పోర్టు యజమానులను, గ్రామప్రజలనుకూడా వారు కోరుతున్నారు.

కృష్ణాజిల్లాలో మోటారు వాహనాల నిరసనగా "బంద్" నల్ల మద్రాసునుంచి విశాఖపట్నం వరకు కోస్తాపెంట రోడ్డు రవాణా సర్వీసులకు భంగంకలగవచ్చునని భావిస్తున్నారు.

పైపేటు పెట్రోల్ పంపుల దురవస్థ

విజయవాడ, ఫిబ్రవరి 12: దేశవ్యాప్తంగా పున్న 6500 మంది విదేశీ పెట్రోలు కంపెనీల ఉత్పత్తుల విక్రేతలు కని వినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వారివద్ద పనిచేసే దా పు30వేలమందిఉద్యోగులుతమభవిష్యత్తు, ఉద్యోగ భద్రత నిమిత్తం ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత వ్యవస్థలో విస్తరణకు శక్తి, కొనసాగే యిచ్చు, లేని విదేశీ కంపెనీలు విపణినుంచి తమ ఉత్పత్తులను ఉపసంహరించివేస్తూ, తమకున్న పదుపాలాలను విక్రయించేస్తున్నాయి. పరిధిగా విపణులో అనిశ్చితపరిస్థితినిమరింతక్రొంగుచున్నచిల్లర విక్రేతలు, ఆ కంపెనీలతోగల ఏకకర్షక ఒప్పందాలవల్ల వారు నుంచి విడివడి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో చేరలేని స్థితిలో వున్నారు.

రాగా ఇండియన్ ఆయిల్ సంస్థ తమ ఉత్పత్తుల విక్రయానికి దేశవ్యాప్తంగా చిల్లర విక్రయ కేంద్రాలు నెలకొల్పుతున్నది.

దీని పరిధిలోకి పుష్కలంగా వున్నాయి. దీనివల్ల జాతీయంగా వనరులు వృథా అయినట్లవుతుంది. ప్రైవేటు కంపెనీలు తమ చిల్లర విక్రయ కేంద్రాలను అప్పగించివేయడంకు పతకబద్ధమైన చర్య గైకొంటే దీనిని అరికట్టవచ్చు.

అఖిలభారత పెట్రోలియం వర్తకుల సమాఖ్య ఎన్నో సిండ్లుగా, ఎన్నోసార్లు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం కనిపించలేదు.

అసంబద్ధమైన ఈ పరిస్థితిని ప్రధాని దృష్టికి తెచ్చేందుకు పెట్రోలు వర్తకులు విడివిడిగా విరాళాలు సేకరించుకోగలుగుతున్నారని, కనీసం ఇందులోనైనా జోక్యం చేసుకుని ప్రధాని పరిస్థితిని చక్కదిద్దగలరని ఆశిస్తున్నారని విజయవాడ పెట్రోల్, డీజిల్, కిరోసిన్ అసోసియేషన్ వేలాక ప్రకటనలో పేర్కొన్నది.

మాజీ మంత్రి అన్సారీ స్పష్టీకరణ

రాష్ట్ర విభజన తప్ప వేరే మార్గం లేదు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12: ప్రస్తుతం ఉభయ ప్రాంతాలలోస్పష్టంగాకనిపిస్తున్న ప్రజాభిప్రాయం దృష్ట్యా రాష్ట్రాన్ని విభజించక తప్పదని పి. వి. మంత్రివర్గంలో పనిచేసిన మంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీ అన్సారీ నిన్న ఇచ్చట స్పష్టం చేశారు.

ప్రత్యేక తెలంగాణా కోరుతున్న మైనారిటీ కాంగ్రెసు పోరమ్ సమావేశం మహబూబ్‌నగర్‌లో ఈనెల 10 వ తేదీన జరిగింది. సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ అన్సారీ పై ప్రకటన చేశారు.

స కలహాలతో కలిసి వుండం కంటే విడిపోయి ఎవరికివారు సుస్థిరతతో వుండటం మంచిదని శ్రీ అన్సారీ తమ ప్రసంగంలో అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. సి. రెడ్డి ప్రసంగిస్తూ ఇరు ప్రాంతం ప్రజల భావాలను గమనించి ప్రధాని రాష్ట్ర విభజనకు అంగీకరించాలని కోరు.

సమావేశంలో శ్రీయుతులు కె. రామకృష్ణారెడ్డి, (సమితి అధ్యక్షుడు) మహబూబ్ అలీ ఫరూఖ్‌అహ్మద్, ఎం. సుల్తాన్ బేగ్ ప్రభృతులు, విద్యార్థి నాయకులు మధుసూదన్, జి. వేణుగోపాల్, జగదయ్యరెడ్డి, రాధాకృష్ణ గౌడ్, అబ్దుల్ రెహమాన్‌లు ప్రసంగించారు.

—:o:—

జనసంఘ కేంద్ర మండలి నుండి మదోక్ తొలగింపు

కాన్పూర్, ఫిబ్రవరి 12: జనసంఘ పార్టీ కేంద్ర మండలిలో పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ బలరాజ్ మదోక్‌కు ఈసారి సభ్యత్వం లభించలేదు. పార్టీ కేంద్ర మండలి పేర్లను నేడు ప్రకటించారు. ఆంధ్ర కర్ణాటక ప్రాంతాలకు శ్రీ గోపాలరావు టాకూరును ప్రాంతీయ కార్యనిర్వహణ కార్యదర్శిగా నియమించారు.

వారణాసిలో పి. వి. ప్రకటన

ప్రత్యేక రాష్ట్రం కోర్కెవల్ల తీవ్రమయిన సమస్యలు

వారణాసి, ఫిబ్రవరి 12: దేశంలో విచ్ఛిన్న కర దోరణులను నిరోధించవలసిన అవసరం వున్నదని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

కాశీనగరీ ప్రచారిణీ సభ తనకు సన్మానంచేసిన సందర్భంగా శ్రీ నరసింహారావు మాట్లాడుతూ భాష తదితర కారణాల దృష్ట్యా ప్రత్యేక రాష్ట్రాలు కావాలన్న కోర్కెలు తీవ్రమయిన సమస్యలను తెచ్చి పెట్టాయన్నారు. విచ్ఛిన్న కర దోరణులను అరికట్టవలసిన బాధ్యత అందరిపైనా ముఖ్యంగా రాజకీయ సాంఘిక కార్యకర్తలపైన వున్నదని ఆయన చెప్పారు.

—:o:—

శ్రీ సత్యనారాయణ గుప్తా ఢిల్లీ పయనం

ప్రధానితో చర్చలకై

హైదరాబాద్, ఫిబ్రవరి 12: ఆంధ్రప్రదేశ్ ధాన్యాల, విత్తనాల వర్తకులసంఘం అధ్యక్షుడు, అఖిలభారత ఆహార ధాన్యాల వర్తకుల సంఘాల సమాఖ్య కార్యవర్గ సభ్యుడు అయిన శ్రీ సత్యనారాయణగుప్త ప్రధాని మంత్రిని కలుసుకోడానికి నేటి రాత్రి ఇక్కడనుంచి ఢిల్లీ వెడుతున్నారు.

బియ్యం, గోధుమలు టోకు వర్తకాన్ని ఫిబ్రవరి 15 వ తేదీన ప్రభుత్వం స్వాధీనపరచుకునే విషయమై సంభాషణలు జరిపేందుకు అఖిల భారత సమాఖ్య ప్రతినిధి వర్గాన్ని ప్రధానమంత్రి ఆహ్వానించారు.

పశు వైద్యం సిబ్బంది మార్చి 5వరకు సమ్మె

విజయవాడ, ఫిబ్రవరి 12: పశువైద్య శాఖకు చెందిన వెటర్నరీ అసిస్టెంటు సర్జనులు, లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టర్లు, స్టాక్‌మెన్, వెటర్నరీ కాంపౌండర్లు జనవరి 5న ప్రారంభించిన సమ్మెను మార్చి 5 వ తేది వరకు కొనసాగించడానికి నిర్ణయించుకున్నారు.

వీరికి సంబంధించిన సంయుక్త కార్యాచరణ సంఘం నేడు గుంటూరులో సమావేశమై ఇందుకు సంబంధించిన నిర్ణయం చేసింది. ఈ సంఘం కన్వీనర్ డాక్టర్ వి. హనుమంతరావు ఈ తీర్మానాన్ని విడుదల చేస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఉద్యమకారులకు ప్రభుత్వం సంయమనం అస్త్రాలను విచ్ఛిన్నం చేయవలదని విజ్ఞప్తి చేశారు, గుడివాడలో వెటర్నరీ అస్పత్రిని, రాపూర్‌లో కోళ్ల కేంద్రాన్ని తగులబెట్టడాన్ని నిరసించారు.

ఏది నేరం?

తెలుగుతల్లి అనుంగు బిడ్డలు పందలకొలదీ నేల కొరిగిపోతూ లక్షలాది ప్రజ ఆంధ్ర ఉద్యమంలో అమానుషమైన హింసలకు గురియవుతుంటే ఇతర రాష్ట్ర పెద్దలు మాటమాత్రం సహాయం చేయకపోవటం శోచనీయం!

దేశంలో ఏ ఉద్యమం తలెత్తినా, ఏ ప్రమాదం సంభవించినా, ఏ ఉపద్రవం వాటిల్లినా ముందుకురికి త్యాగశీలత ప్రేమానురాగాలతో తమ సహాయసంపత్తు లను ధారపోసిన తెలుగు జాతిపట్ల ఇతర రాష్ట్రాలమౌనం హృదయ విదారకం! దేశంలో అనేకానేక సమస్యలు అపరిష్కృతాలు. అవి పరిష్కారం కావాలని మనసా, వాచా వాంఛించడం నేరమా? పరిష్కరించకపోవడం నేరమా? ఎన్నో అగ్నిపరీక్షలకు ముందుకు దూకిన మొనగాడు తెలుగు బిడ్డడు. ఈ జటిల సమస్యను లేప నెత్తగలిగిన దిట్ట తెలుగు బిడ్డడే కావటం జాతికే గర్వకారణం. తెలుగు వారి త్యాగాలతో ఈ సమస్య ఒక కొలిక్కిరాక తప్పదు. మరొక్కసారి దేశానికి తెలుగు వెలుగు మార్గదర్శకం కాక తప్పదు. ఉద్యమ దిగ్విజయాన్ని ఆకాంక్షించే ఆంధ్రుడు-

పి. రామకృష్ణ

నిర్యాణము

పూజ్యులైన మా తండ్రిగారు శ్రీ తీగల చిన్నకృష్ణారావు, చీఫ్ ఇంజినీర్, పి.డబ్ల్యు.డి., మాడియా ఇరిగేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ తేది 3—2—1973 సాయంత్రము 6 గంటల 36 నిముషములకు పరమపదించారు. పెద్దకర్మ 15—2—1973 లక్ష్మీవారం, అశోక్‌నగర్, 1—10—123 నెం.గల మా స్వగృహమునందు జరుపబడును. ప్రస్తుత పరిస్థితులలో పోస్టల్ సౌకర్యము లేకపోవున బంధు మిత్రులందరికి ఈ విధముగా తెలియజేయబడినది.

తీగల సాయిప్రసాద్
తీగల చిన్నాప్రసాద్
తీగల మురళీమోహనకృష్ణ

హైదరాబాద్,
తా. 12—2—73

ముఖ్య ప్రకటన

శ్రీ అఖిల భారత శ్రీశైల క్షేత్ర ఆర్య వైశ్య నిత్య అన్నపూర్ణ సత్రం, శ్రీశైలం (పెద్దపీట : కంభం) కమిటి.

తేది 3—3—1973 న జరుగబోవు మహాశివరాత్రి వార్షిక చందాల వసూలు ప్రస్తుతం అరజడి ఎలన నిలిపివేయుచున్నాము. కాని మహాశివరాత్రి కార్యక్రమములు ఎప్పటివలనే కొనసాగింపబడును. ఆర్య వైశ్యులకు ప్రస్తుతం జరుగుచున్న నిత్య సంతర్పణ యథావిధిగా జరుగుచున్నదనియూ జరుపబడుననియూ మహాశివరాత్రి వెళ్లిన తదుపరి తిరుగా సేవరు ప్రకటన చేసే వార్షిక చందాల వసూలు చేయుచున్నయు తెలుపుచున్నాము.

ఇట్లు,
అఖిలభారత శ్రీశైల క్షేత్ర ఆర్య వైశ్య నిత్య అన్నపూర్ణ సత్రము కమిటి.

శోయంబత్తూరు సబార్డినేటు జడ్జిగారి కోర్టు
I. A. No. 9/1972
S. C. No. 425/1972

వాది: ఎమోగా ఇంజనీరింగు ఇండస్ట్రీస్ తరఫున దాని ప్రొప్రయిటర్, వి. దేవరాజ్.

ప్రతివాది: 1. ఆర్. కె. ఏజెన్సీస్ తరఫున దాని ప్రొప్రయిటర్ సి. ఆర్. శ్రీకాంత్, మద్రాసు రోడ్, కడప (ఆంధ్రప్రదేశ్).
2. సి. ఆర్. శ్రీ కాంత్, ప్రొప్రయిటర్ ఆర్. కె. ఏజెన్సీస్,
C/O, రెడ్డి అండ్ కంపెనీ, తెలుపుతోడ్, అనంతపూరు.

నీవర్గనుండి రావలసిన రు. 1161.37 లను రాబట్టుకొనుటకై వాది పై దావా దాఖలు చేసియున్నాడనియు, సదరు దావా తేది 16—2—1973 నాటికి నీవు కోర్టుకు హాజరగుటకై వాయిదావేయబడియున్నదనియు, అట్లు నీవు రాకున్నయెడల నీవు ఎక్సుపార్టీ చేయబడగలవనియు యీ నోటీసు యివ్వడమైనది.

వై. సి. బాలసుబ్రహ్మణ్యం,
వాదితరపు అడ్వకేటు.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు
ఆపుటర్ హార్బర్ ప్రాజెక్టు

టెండరు నోటీసు
నెం. CE(P)/2.73

"సైట్ ప్రిపరేషన్, రోడ్లు గ్రేడింగు మరియు డ్రెయినేజ్" కి సంబంధించిన సి—5 కాంట్రాక్టునకు అనుభవము గల మరియు ప్రభుత్వగుర్తింపు కాంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములో ట్రిప్లికేటులో టెండర్లు దాఖలుచేయ గోరడమైనది.

ఈ క్రింద వివరించిన ముఖ్య అయిటములు యీ పని పరిపూర్తికి విభాగములు.

పార్టు "ఏ"—ట్రాక్‌వర్కు—ఎస్టిమేటు ఖరీదు రు. 18,00,000. ఈ పనియందు స్టేకర్/రీ క్లెయిమర్ ట్రాక్స్‌లకు లెయింగు వేయుట మరియు బిగించుట చేరియున్నది.

పార్టు "బి"—బెర్మ్సు, రోడ్లు, డ్రెయినేజి, ఫెన్సు, బవుండరీ గోడలు, వగైరా. ఈ పనికి సంబంధించి 3100 మీటర్ల నిడువు రోడ్లు నిర్మింపవలసి యుండును. మరియు: వీనికి తగిన డ్రెయినేజి యేర్పాట్లు, స్టాకర్ మరియు రీ క్లెయిమర్ ట్రాకులకు బెర్ముల నిర్మాణము, పోర్టునందలి వివిధ ప్రాంతములలో ఫెన్సింగు మరియు బవుండరీ గోడలు వగైరాలు నిర్మించుట.

ఎస్టిమేటు ఖరీదు రు. 66,37,000.

టెండర్లు పార్టు "ఏ"కి గాని లేక పార్టు "బి"కి గాని లేక రెంటికిగాని తమ కోటేషనులు పంపవచ్చును. టెండరు డాకుమెంట్లు కాపీలు కావలసినవారు వానిని 17—2—73 తేదీ వరకు పని దినములలో యేనాడైననూ ఉదయము 9—30 గంటల నుండి సాయంత్రము 4—30 గంటలవరకు (శనివారము అందు 1—00 గంట వరకు మాత్రము) దరఖాస్తు మీద, చీఫ్ ఇంజనీరు (ప్రాజెక్టు) ఔటర్ హార్బర్ ప్రాజెక్టు, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారి నుండి సెట్టు ఒకటికి రు. 200/—వంతున చెల్లించి పొందవచ్చును.

టెండరు ఫారములు / స్పెసిఫికేషనుల ఖరీదును ఫైనాన్షియల్ అడ్వయిజర్ మరియు చీఫ్ అకౌంట్సు ఆఫీసరు (ఆర్. ఇ. సెక్షన్) విశాఖపట్నం పోర్టు ట్రస్టు, విశాఖపట్నం వారి వద్ద డిపాజిట్టు చేయవలెను. ఈ డిపాజిట్టును పని దినములలో యేనాడైననూ కోడ్ నెం. 777/51/02/01 నకు జమకట్టి, యిట్లు జమకట్టి పొందిన క్యాష్ రశీదును దరఖాస్తునకు జతపర్చి టెండరు ఫారముల సప్లయికి గాను, చీఫ్ ఇంజనీరు, (పి) వారికి చేరునట్లు పంపవలెను. పోస్టుద్వారా టెండరు ఫారములు పొందగోరు టెండర్లు సెట్టు ఒకటికి రు. 10 ఆదనంగా ఖర్చులకొరకై పంపవలెను.

టెండరు డాకుమెంట్లు ఖరీదు క్రింద మరియు పోస్టల్ చార్జీల క్రింద పంపబడిన సొమ్ము యే స్థితిలోకూడా తిరుగు జమరాదు.

ఈ టెండర్లు, చీఫ్ ఇంజనీరు (పి) అప్రూవర్ హార్బర్ ప్రాజెక్టు, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారి ఆఫీసునందు తేది 22—2—73 మ. 2—30 గంటల వరకు అందుకొనబడి, అదేదినము సా. 3 గంటల తరువాత ప్రాజెక్టు టెండరు కమిటీ వారిచే హాజరైయున్న టెండరర్ల యెదుట తెరువబడును. ఏకారణము లను తెలుపక, చీఫ్ ఇంజనీరు (పి) అందు కొనబడిన యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించుటకు, లేక టెండర్లను విభజించుటకు అధికారమును రిజర్వు చేసికొనియున్నారు మరియు తక్కువ టెండరును అంగీకరింపవలెనను బాధ్యతకూడా వీరు వహింపరు. టెండరర్లు, తాము టెండరు ఫారములకై పంపు అభ్యర్థనతో తమకుగల లోగడ అనుభవము మరియు తమ వద్దగల ఎస్టిమెంటు వివరములు తెలుపుకొనవలెను.

ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ముకు బదులుగా బ్యాంకు గ్యారంటీలు అంగీకరింపబడవు.

చీఫ్ ఇంజనీరు (పి)

విద్యుత్ కోతవల్ల రాష్ట్రంలో సిమెంట్ పరిశ్రమ స్తంభన

విజయవాడ, ఫిబ్రవరి 12 : రాష్ట్రంలో ప్రస్తుతం అమలు పరుస్తున్న విద్యుచ్ఛక్తి కోతవల్ల సిమెంటు పరిశ్రమపూర్తిగా స్తంభించిపోయింది.

సిమెంటు ఉత్పత్తిదారులు నిస్సహాయ స్థితిలో వున్నారు. తీవ్రమైన ఈ పరిస్థితి విషయంలో ప్రభుత్వం వెంటనే శ్రద్ధచూపి, సిమెంట్ పరిశ్రమకు విద్యుత్ సరఫరాను మెరుగుపర్చడానికి వెంటనే చర్యలు గైకొనకపోతే పరిస్థితి మరింత దిగజారిల్లిపోతుందని ఆంధ్ర సిమెంట్ కంపెనీ విజయవాడ వారు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

రోజుకు ఆరువందల టన్నుల సిమెంటు ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీకి రోజుకు 82 వేల యూనిట్ల విద్యుత్ అవసరం కాగా గడచిన రెండు రోజులుగా పదివేల యూనిట్లు మాత్రమే సరఫరా అవుతున్నాయని ఇది ఫ్యాక్టరీల్లో దీపాలు వెలిగించుకోవడానికి మాత్రం సరిపోతుంది.

దీనివల్ల ఫ్యాక్టరీని మూసివేయడం, లేదా లోన్ చెయ్యడం అనివార్యమైనదని ఫలితంగా మార్కెట్‌లోంచి సిమెంటు అదృశ్యమైపోయి, అక్రమ వ్యాపారానికి, కల్తీకి అవకాశం ఏర్పడిందని ఆంధ్ర సిమెంటు కంపెనీ అధికారులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

విజయవాడ రైల్వే స్టేషన్ ముందు పికిటింగు

విజయవాడ, ఫిబ్రవరి 12: శ్రీ పొట్టి శ్రీరాములు ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ ఎస్. సి. భగవాన్‌దాస్, లోట వరసింహారావు నేతాజీ సొసైటీ అధ్యక్షులు, సి. ఆర్. కిశోర్ బాబు, పి. రవిచందర్, ఖ్ ఆంధ్ర ఉమెన్ అర్గనైజేషన్ అధ్యక్షురాలు, శ్రీమతి పి. విజయకుమారి, "స్వతంత్రసేన" ఆధ్వర్యాన ఈ రోజు రైల్వేస్టేషను వద్ద పికెటింగు జరిపారు. రైల్వే ఉద్యోగస్థులను, లోనికి వెళ్లనివ్వకుండా ఆపు చేసి నాపుని, శాంతియుతంగా పికెటింగు జరుపుతున్న వారిమీద సి.ఆర్. పి. వారు దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ వెనుకంజ వేయకుండా పికెటింగు శాంతియుతంగా ముగించామని వీరు తెలుపుతున్నారు. పికెటింగు ఆనంతరము సభ్యులందరూ సమావేశమై సి. ఆర్. పి. దమర్జన్యాన్ని ఖండించారు. ఇక మీద కూడా ఇలాగే జరిగిన ఎడల, జరిగే అనర్థాలకు ప్రత్యేకాంధ్ర వాదులు బాధ్యులు కారని హెచ్చరిస్తూ తీర్మానించారు.

అమరసేవ పికిటింగ్

విజయవాడ, ఫిబ్రవరి 12 : అమరసేవ అధ్యక్షుడు ఈరోజు 12 వ తేదీ ఉదయం నుండి 45 మంది స్త్రీలు, 50 మంది పురుషులు బాలురతో సహా పాల్గొని విజయవాడ రైల్వే డివిజనల్ ఆఫీసు వద్ద మూడు వైపుల నుండి పికిటింగు చేశారు. లోపలికి ఎవ్వరిని వెళ్లనివ్వలేదు. సి.ఆర్.పి. తప్ప రోడ్డంతయు నిర్మానుష్యముగా యున్నది.

వివిధ భారతికి వాణిజ్య ప్రకటనలు

ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘం హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 12: వివిధ భారతి వాణిజ్య ప్రసార విభాగంలో ప్రసారవ వుతున్న వాణిజ్య కార్యక్రమాలను, వాణిజ్య ప్రకటనలను రద్దు చేయవలెనని, అట్లు చేయనిసంస్థలను, యరు చేయు ఉత్పత్తి వస్తువులను, సినిమాలను బహిష్కరించెదమని ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. కళాశాల విద్యార్థి కార్యచరణ సంఘం హెచ్చరిస్తోంది.

సమైక్యతావాదులైన కమ్యూనిస్టులు కొందరు ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో చేరి ఆ ఉద్యమానికి చెన్నపోటు పొడవటానికి ప్రయత్నిస్తున్నారని, వారిని జాగ్రత్తగా గమనించవలసినదిగా ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులను హెచ్చరించారు.

మీటర్ గేజి రైలు వంతెనకు డైనమైట్

విజయవాడ, ఫిబ్రవరి 12 : గుంటూరు నరసరావుపేటసెక్షన్‌లోని సాతులూరు—పేరేచర్ల మధ్యగల 469 నెంబర్ రైలు వంతెనకు గతరాత్రి ఆందోళనకారులు డైనమైట్ పెట్టారు. పెద్దనష్టం కలగలేదు. ఆర్డైలు వంతెన కొయ్యస్లీపర్‌లను కూడా వారు కాల్చివేశారు.

వంతెనకుండే మూడు కన్నీటికంతలలోనూ వారు డైనమైట్ దట్టించారు. గతరాత్రి గుంటూరు వద్ద కూడా రైలుమార్గంపై కొన్ని ఫ్లిష్ ప్లేట్లను కనీసం మూడు చోట్లేరు ప్రాంతాలలో తొలగించారు.

గంగినేని కొండపల్లి మధ్య కూడా ఫ్లిష్ ప్లేట్లు ఆందోళనకారులు తొలగించారు.

19 వరకు విద్యా సంస్థల మూసివేత

విజయవాడ, ఫిబ్రవరి 12 : కృష్ణా జిల్లాలో ప్రభుత్వ విద్యాలయాలు ఎయిడెడ్ విద్యాలయాలు, జిల్లాపరిషత్ హైస్కూళ్లు మొదలైనవన్నీ ఈనెల 19 వరకు మూసివేయబడినట్లు జిల్లా కలెక్టరు తెలియచేస్తున్నారు.

రెండు ఉద్యమకారుల వాహనాలు స్వాధీనం

విజయవాడ, ఫిబ్రవరి 12: నేటి ఉదయం విజయవాడలో పోలీసులు ఆంధ్ర ప్రజా పరిషత్ శకటం ఒకదానిని స్వాధీనం చేసుకున్నారు అని తెలిసింది. అదే విధంగా షెడ్‌లో ఉన్న అనట్లుగా చెప్పబడుతున్న పట్టణ నిర్వాహక సంయుక్త కార్యచరణ సమితి జీపును కూడా పోలీసులు తీసుకుపోయినట్లు చెప్పబడుతున్నది. ఆంధ్రప్రజా పరిషత్ కార్యదర్శి శ్రీ రుద్రమంచిలి శివాజీ ఈ సందర్భంగా ఒక పత్రికా ప్రకటనచేస్తూ తమ పరిషత్ శకటంపై ప్రేలుడు పదార్థాలు పంపిస్తున్నట్లు, వ్యక్తుల అపహరణలు చేస్తున్నట్లు తప్పు కేసులు బనాయించనున్నారని ఆరోపించారు ఈ విధంగా సి. ఆర్. పి. వెంటబెట్టుకుని గట్టి బందోబస్తుతో దోచుకోవటం ప్రభుత్వం యొక్క పలాయన వాదానికి పరాకాష్ఠ. దీని వలన తీవ్ర పరిణామాలు రాగలవని ప్రభుత్వం వారిని హెచ్చరిస్తున్నాము అని కూడా ఆ ప్రకటనలో వున్నది.

శాతవాహనా విద్యార్థుల ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 12 : కొన్ని వందలమంది శాతవాహన కళాశాలకు చెందిన విద్యార్థులు నేటిఉదయం ప్రత్యేకాంధ్ర సాధించితీరుతాం అని నినాదాలుచేస్తూ కళాశాల నుంచి బయలుదేరి పెద్ద ఊరేగింపు చేశారు.

"బియ్యం మిల్లులు మూతపడే ప్రమాదం లేదు"

విజయవాడ, ఫిబ్రవరి 12 : ప్రభుత్వం బియ్యం మిల్లులను మూసివేస్తుందన్న ఆందోళన ఇటీవల కొందరిలో కలిగింది. దీనివల్ల వాడకం దారులలో భయం అమ్మకం దారులలో కొంత ఆందోళన ప్రారంభమైనాయి. అయితే బియ్యం మిల్లులను సీలు చేయటం లాంటిదేమీ లేదని తెలిసింది. గుంటూరులో మాత్రం నాలుగైదు మిల్లుల వారి, కాతావుస్తకాలను నిర్మాణాళ ఉద్యోగులు తనికి చేశారని తెలిసింది. ఇదికూడా యీ మిల్లులవారు యితోధికంగా ఉద్యమానికి తోడ్పడుతున్నదన్న కక్షతో అధికారులు చేయించిన పనేనని చెప్పబడున్నది. ఇంత మాత్రానికే బియ్యంమిల్లులు మూత పడతాయన్న భయం రానక్కరలేదని తెలిసింది.

పోతే విజయవాడలో బియ్యం వర్తకులకు సప్లయిల విషయంలో కూడ యిబ్బందులు లేమీ లేవని తెలిసింది.

విజయవాడలో బియ్యంరేట్లు పెరిగిపోగలవన్న ఆందోళనకాని, చౌలిన్నీ బియ్యం వాడకందారులకు లభ్యం కాదేమోనన్న ఆందోళన అవసరంలేదని విజయవాడ బియ్యం వర్తకుల సంఘం అధ్యక్షులు శ్రీ పొట్టి సత్యన్నారాయణ చెప్పారు.

కొన్నిలోజులక్రితం బియ్యం రవాణాకు ఉద్యమకారుల అటకాయింపువలన కొంత అంతరాయం కలిగింది కాని కేవలం సికింద్రాబాద్‌కు పోయే బియ్యం తప్ప తతిమ్మా స్థానిక ప్రాంతాలకుపోయే బియ్యంను వారు అటకాయించడంలేదని కూడా తెలిసింది.

పాశ్చాత్య దేశాలలో విదేశీ ద్రవ్య విపణుల మూసివేత

పారిస్, ఫిబ్రవరి 12: అమెరికా డాలరు తీవ్ర సంక్షోభంలో పడినందున పాశ్చాత్య దేశాలలో విదేశీమారక ద్రవ్యం లావాదేవీలు తాత్కాలికంగా నిలిపివేయబడినవి.

డాలరుతో సంబంధం గల దేశాల ఉన్నతాధికారులు అతిత్వరలోనే ఇక్కడ సమావేశమవుతున్నారు. డాలరు సంక్షోభం వల్ల ఏర్పడిన క్లిష్ట పరిస్థితి అధిగమించేమార్గంపై వీరు చర్చలు జరుపుతారు.

అమెరికా అధ్యక్షుని ఆర్థిక సలహాదారు శ్రీ పాల్‌వాల్కర్ నిన్న రాత్రి పారిస్ వచ్చారు. ఈయన రోమ్‌లో ఇటలీ ఆర్థికమంత్రితో చర్చలు జరిపారు. జపాన్ ప్రభుత్వ ఆర్థిక సలహాదారుడు శ్రీ తకషిహో సామి కూడా పారిస్ వస్తున్నారు.

లండన్, పారిస్, రోమ్, బ్రస్సెల్స్‌లలో విదేశీమారక ద్రవ్య విపణులను మూసివేసినట్లు నేడు ప్రకటించారు.

ఫ్రాంక్‌ఫర్ట్ (పశ్చిమ జర్మనీ)లోని విదేశీ మారకద్రవ్య విపణి నిరవధికంగా మూసివేయబడింది.

పారిస్‌లో జరిగే చర్చలు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగించవచ్చునని భావిస్తున్నారు.

వరిగుంటపాడులో నిరాహారదీక్ష

వరిగుంటపాడు, ఫిబ్రవరి 12 : నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలూకా వరిగుంటపాడులో గ్రామాధికారి శ్రీ ఎం. లక్ష్మీ నరసింహం ఆధ్వర్యాన రేపటి ఒకటవతేదీనుంచి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు రిలే నిరాహార దీక్షా శిబిరం ప్రారంభించారు. సాయంకాలం జరిగిన సభలో పలువురు ఉపాధ్యాయులు ఎస్.జి.ఒ.లు ఉపన్యసించారు. కన్వీనరు శ్రీ ఎం. రాఘవయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

నిజామాబాద్‌లో నిరాహారదీక్షలు

నిజామాబాద్, ఫిబ్రవరి 12 : నిజామాబాద్ ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి, శాసన సభ్యులు శ్రీ నారాయణరెడ్డి ఇక్కడ కాంగ్రెస్ భవన్‌లో 7 వ తేదీన నిరాహార దీక్షల శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. పెక్కుమంది న్యాయవాదులు, విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

7 వ తేదీ నిరాహారదీక్షలో శ్రీయుతులు కె. ఆర్. రాజారెడ్డి, (జిల్లా పరిషత్తు అధ్యక్షులు) ఎస్. రామచంద్రారెడ్డి (సమితి అధ్యక్షులు) కె. ఎస్. నారాయణరావు, కె. కృష్ణారెడ్డి (సర్పంచ్‌వెలమల్), రాజారామ్ (సర్పంచ్ మనాల్) 8 వ తేదీ నిరాహారదీక్షలో బి. కె. వీరయ్య (జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు) లక్ష్మీకాంతా (పరిషత్తు ఉపాధ్యక్షులు), లక్ష్మీకాంతారెడ్డి, గులామ్‌నబీ (ఉపాధ్యక్షుడు జిల్లా యువజన కాంగ్రెస్) ఎన్. ఎం. రెడ్డి (మాజీ మున్సిపల్ కౌన్సిలర్) 9 వ తేదీ నిరాహారదీక్షలో డాక్టర్ వి. చక్రధరరావు (ఎం. ఎల్. ఎ.) ఎం. గంగాకిషన్ (మాజీ—మున్సిపల్ కౌన్సిలర్) ఎం. రాజేశ్వరగౌడ్ (గీతకారుల సహకార సంఘ కార్యదర్శి ఆర్మూ శ్రీనివాసరెడ్డి (సర్పంచ్—మెట్‌పల్లి) ఎన్. రామచంద్రారెడ్డి (యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి) ఎన్. వెంకటరెడ్డి 10 వ తేదీ నిరాహారదీక్షలో ఎం. ఎ. ఆజీజుద్దీన్ (నిజామాబాద్ డి. సి. సి. ఉపాధ్యక్షులు) (జనరాం మల్లయ్య (మాజీ—మున్సిపల్ కౌన్సిలర్) డి. అశోక్ (విద్యార్థి కార్యచరణ సంఘం కన్వీనర్), ఎ. జగన్మోహన్ (విద్యార్థి నాయకుడు) పాల్గొన్నారు.

రాష్ట్ర విభజన: ఖమ్మం బార్ తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 : ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్‌వారు రాష్ట్ర విభజన కోరుతూ తీర్మానించారు. శ్రీ బజగ్గారపు సీతారామయ్య అధ్యక్షత వహించారు.

—:o:—

రామాలయం భూముల విక్రయం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 : భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్తల బోర్డు శ్రీ ఎ. మూర్తిరాజు అధ్యక్షతన ఇక్కడ సమావేశమై కొన్ని నెలలకిందట స్వాధీనం చేసుకున్న పంస్థానం తాలూకు వెయ్యి ఎకరాల భూములను, చివరి వినియోగదారులకు ప్రాధాన్యత ఇస్తూ విక్రయించాలని తీర్మానించారు. దీనివల్ల రు. 16 లక్షలు రాగలదని అంచనా వేస్తున్నారు.

స్థానపట్టం రోడ్డు, ఆలయం ప్రధాన గోపురంనుంచి నరసరావ్ పేపర్ బిల్డింగ్ నిర్మాణానికి రు. 150 వేలు మంజూరు చేశారు. దీనిని వచ్చే ఏప్రిల్‌లో శ్రీరామనవమి నాటికి పూర్తి చేయనున్నారు.

—:o:—

భద్రాచలంలో ఆంధ్రసేవ

హైదరాబాద్, ఫిబ్రవరి 12 : ఆంధ్రసేవ భద్రాచలం శాఖ శ్రీ ఎ. ఎస్. శేఖర్ అధ్యక్షుడుగాను, శ్రీయుతులు ఎం. ఎస్. ముఖర్జీ, సి. హెచ్. హరికుమార్ ఉపాధ్యక్షులుగాను, శ్రీ కె. వి. సుబ్బారెడ్డి కార్యదర్శిగాను, శ్రీయుతులు ఎం. సుబ్బారావు, వి. హెచ్. వి. భాస్కరరావు సంయుక్త కార్యదర్శులుగాను, శ్రీ ఎ. సాంబశివరావు కోశాధికారిగాను ఏర్పడింది.

బందరులో వ్యాపార వర్గాల నిరాహారదీక్ష

బందరు, ఫిబ్రవరి 12 : బందరు కోనేరు సెంటరులో ఈనెల 10 వ తేదీన జరిగిన సామూహిక నిరాహారదీక్షల సందర్భంలో అమర జీవి పొట్టి శ్రీరాములు శిబిరంలో వివిధవ్యాపార సంస్థలవారి సామూహిక నిరాహారదీక్షలు జరిగాయి. సాయంకాలం 6 గంటలకు హిందూ వేద పండితులచే వేద పఠనం ముస్లిం మతగురువులచే ఖురాన్ పఠనం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీయుతులు వేమూరి వెంకటరత్నం, గద్దె వెంకటకృష్ణయ్య, గుడివాడ గున్నయ్యసెట్టి, గుడివాడ రామచంద్రరావు, అన్నంపాలంబశివరావు, కొల్లూరి రామకృష్ణరావు, శిర్వీసెట్టి సత్యనారాయణ వగైరా వర్తక ప్రముఖులు, రైస్ మిల్లుల కార్మికులు పాల్గొన్నారు. శ్రీ సూరపనేని రంగబాబు వగైరాలు శిబిర నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

—:o:—

న్యూఢిల్లీ ఫిబ్రవరి 12 ఆరబ్ రిపబ్లిక్ (ఈజిప్టు) విదేశాంగమంత్రి డాక్టర్ మహమ్మద్ హసన్ మార్చి మొదటివారంలో భారత్ పర్యటనకు వస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర సాధనకు రిలే నిరాహార దీక్షా శిబిరం ప్రారంభించారు. సాయంకాలం జరిగిన సభలో పలువురు ఉపాధ్యాయులు ఎస్.జి.ఒ.లు ఉపన్యసించారు. కన్వీనరు శ్రీ ఎం. రాఘవయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

చర్చలపై స్వతంత్రపార్టీ అధ్యక్షుని వ్యాఖ్య

ఉద్యమనాయకులలో చీలికలు తేవడానికి కేంద్రం ఎత్తుగడ

నరసరావుపేట, ఫిబ్రవరి 12 : ప్రత్యేక ఆధారంగా ఢిల్లీచర్చల సరళిని పరిశీలిస్తే, కేంద్ర ప్రభుత్వంగాని ప్రధానిగాని, కాంగ్రెస్ అధిష్ఠానవర్గంగాని ఆంధ్రప్రజల ఏకైక వాంఛ అయిన రాష్ట్ర విభజనకు నెంటనే అంగీకరించేటట్లు కనిపించడం లేదని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ సుంకర సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చర్చల మిషతో కాలహరణంచేసి, ఉద్యమ నాయకులలో చీలికలు కల్పించి, ఉద్యమాన్ని నీరుగార్చటానికేసే కొత్త ఎత్తుగడ కనిపిస్తున్నదన్నారు. వాస్తవ పరిస్థితులను గమనించకుండా, మంకు పట్టుదలతోను, వృద్ధప్రతిష్ఠతోను కేంద్ర ప్రభుత్వం ఇంకా కాలహరణం చేయటం ఆంధ్రజాతికి మరిన్ని కష్టాలను తెచ్చిపెట్టగలదన్నారు. ప్రధాని పాత ఎత్తుగడలను ప్రయోగించక వెంటనే ప్రత్యేక రాష్ట్రాన్ని అంగీకరిస్తూ ప్రకటించాలనీ, ఈ లక్ష్యాన్ని సాధించుకొనేవరకుఆంధ్రులు ఎట్టి చర్చల ఫలితాలకోసం నిరీక్షించక, ఏకగ్రీవంగా తమ శాంతియుత పోరాటాన్ని సాగించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో ప్రాంతీయ సైన్యం ప్రవేశం వల్ల అగ్నికి ఆజ్యం పోసినట్లు కాగలదనీ, ఈ సైన్యంవల్ల రేపల్ల నడవకపోగా, పరిస్థితులు మరింత ఉద్రిక్తతచెందవచ్చుననీ ఆయన పేర్కొన్నారు.

నల్గొండ జిల్లా ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్‌ఫోరం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

నల్గొండ, ఫిబ్రవరి 12 : ప్రత్యేక తెలంగాణా సాధనకు ఏర్పడిన కాంగ్రెస్ పోరం నిర్వాహకవర్గం మొన్న నల్గొండజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి అధ్యక్షతన సమావేశమైంది. కార్యనిర్వాహకవర్గం సభ్యులపేర్లు ఈరీతిగువన ఇవ్వబడ్డాయి :

ఉపాధ్యకులు : శ్రీయుతులు సి. హెచ్. గోపాల్‌రెడ్డి, (డి.సి.సి. అధ్యక్షుడు), ఎ. నరసింహారెడ్డి (డి.సి.సి. ఉపాధ్యక్షుడు) పి. రాజరత్నం (పురపాలక సంఘం మాజీ అధ్యక్షుడు), అబ్దుల్ లతీఫ్ (న్యాయవాది).

కార్యదర్శులు శ్రీయుతులు ఎ. వేణుగోపాలరావు (న్యాయవాది), ఒంకారం (హుజూర్‌నగర్ పంచాయతీసమితి అధ్యక్షుడు), కె. రమణారెడ్డి (రామన్నపేట)

కోశాధికారి : శ్రీసి. మల్లారెడ్డి (జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు).

సభ్యులు : శ్రీయుతులు వి. పురుషోత్తమరెడ్డి (ఎం. ఎల్. సి.), కె. రామకృష్ణారెడ్డి (ఎం. పి.), శ్రీమతి రహీల్ (డి.సి.సి. సభ్యురాలు), శ్రీ వి. పుల్లారెడ్డి (ముంగోడ్ పంచాయతీసమితి అధ్యక్షుడు) (శ్రీ పోలిశెట్టి వెంకట్రాములు (నూర్యాపేట), కె. సత్యనారాయణ (మాజీ కౌన్సిలర్), టి. కృష్ణారెడ్డి (ఎం. ఎల్. ఎ.), ఎ. పున్నారెడ్డి (ఎం. ఎల్. ఎ.), కె. నరసింహారెడ్డి, (భోన్‌గిరి పంచాయతీ సమితి అధ్యక్షుడు), వి. జగ్గారెడ్డి (భూదాన యజ్ఞ బ్యాంకు అధ్యక్షుడు), బ్రహ్మానందం (కోదాడు), పి. కోటేశ్వరరావు (హుజూర్‌నగర్) గయాసుద్దీన్ (ఆలేరు), జనగయ్య (జిల్లా పరిషత్ సభ్యుడు, మునీర్‌ఖాన్ (మాజీ కౌన్సిలర్)

తక్షణం రాష్ట్ర విభజన: కాకినాడ సభ తీర్మానం

కాకినాడ, ఫిబ్రవరి 12 : శ్రీ లక్ష్మీదేవి (దేవతావిగ్రహం) అధ్యక్షతన ఈనెల 8 వ తేదీ రాత్రి ఇక్కడ టవున్‌హాలులో జరిగిన బహిరంగ సభలో తక్షణం రాష్ట్ర విభజన జరగాలని కోరుతూ తీర్మానించబడింది.

సభ కన్వీనర్ శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ ప్రసంగిస్తూ, ప్రస్తుత పరిస్థితికిఆంధ్ర శాసన సభ్యులు, పార్లమెంటుసభ్యులస్వార్థమే కారణమని, వారి అసమర్థత అందరికీ తెలిసిందేనని అన్నారు.

శ్రీ పి. వి. చాలా ప్రసంగిస్తూ నాలుగు కోట్లమంది ప్రజలు ముక్తకంఠంతో రాష్ట్ర విభజన కోరుతున్నప్పుడు అందుకు అంగీకరించకపోవడం అనేది అర్థం కాకుండా వున్నదని పేర్కొన్నారు.

శ్రీయుతులు కె. వెంకటరాజు, ఎం. ఎస్. మూర్తి, రాజగోపాల్, శ్రీయుతులు పాపాయమ్మ జాన్సీలక్ష్మీబాయ్ ప్రసంగించారు. పోలీసు కాల్పుల్లో మృతి చెందిన అమరవీరుల స్మృతి పట్ల గౌరవ సూచకంగా ఒక నిమిషం మౌనం పాటించబడింది. (స్వ.వి.)

పోలీసులచే మహిళల లారీ అటకాయింపు

విద్యార్థి యువజన సేవ సికెటింగ్ దరిమిలా విడుదల

రేపేంద్రపాడు, ఫిబ్రవరి 12 : 9 వ తేదీన గుంటూరులో జరిగిన మహిళల రాష్ట్రీయ పోరాటానికి రేపేంద్రపాడునుంచి లారీలో వెడుతున్న మహిళలను మంగళగిరివద్ద పోలీసులు, కాజవద్ద సి. ఆర్. పి. వారు అటకాయించగా విద్యార్థి యువజనసేనవారు పికెటింగ్ జరిపారు. శ్రీ చిగురుపాటి శంకరరావు (యువసేన)ను అరెస్టుచేసి నుసిరావాలు తీసుకొని వెడుతున్న వాహనాన్ని కూడా పికెటింగ్‌చేసి కొంతసేపు నిలిపివేశారు. అనంతరం ఆర్. డి. వో. ఆ మహిళలు ఉన్న లారీలను గుంటూరు వెళ్లుటకు అనుమతించాలని విద్యార్థి యువజనసేన కార్యదర్శి శ్రీ జగన్మోహనరావు తెలియజేశారు.

కొమ్ముగూడెంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఉపాధ్యాయుల సభ

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 12 : పశ్చిమ, గోదావరిజిల్లా నల్లజర్లమండలి ఉపాధ్యాయ సంఘం కార్యాచరణసమితి అధ్యయనసమితి పాంతంలో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మద్దతుగా పెక్కు గ్రామాలలో సభలు నిర్వహించారు. ఈ నెల 7వ తేదీన కొమ్ముగూడెంలో 100 మంది ఉపాధ్యాయులు సైకిళ్లలో ఊరేగింపు జరిపారు. కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ ఎంరి నాగేశ్వరరావు అధ్యక్షతన సభజరిగింది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు కోరుతూ శ్రీయుతులు పి. లక్ష్మీనారాయణ, కె. రామచంద్రరావు, పి. వీరాస్వామి, సిహెచ్. రామశేషయ్య, పి. సుబ్బయ్య, కె. వెంకటరత్నం, ఎస్. యోసయ్య, పి. వి. సీతారామమూర్తి ప్రభృతులు ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ ఎస్. యోసయ్య వ

ఆకివీడు బహిరంగసభ

ప్రత్యేక రాష్ట్ర సాధనకు విద్యార్థుల దీక్షాకంకణం

ఆకివీడు, ఫిబ్రవరి 12 : ముల్కీ నియమాలపై ఉద్యమంలోకిదిగిన విద్యార్థులుప్రధాని ఆసంతృప్తి ప్రకటనపై ప్రత్యేక రాష్ట్రం కోసం చేస్తున్న ఉద్యమంలో ఆఖరి రక్తపు బొట్టు వరకు ప్రత్యేక రాష్ట్ర సాధనకై విద్యార్థిని, విద్యార్థులు పోరాడుతారని గుడివాడ విద్యార్థిని కుమారి జె. డి. ఎన్. మణి ఇక్కడ బహిరంగ సభలో పేర్కొన్నారు.

ఈ మహోద్యమంలో ఎందరో అమాయక ప్రాణాలు బలి అయినా ప్రధానికి కనీస సానుభూతి లేకపోయిందన్నారు. కాల్పులలో మరణించిన వారిపట్ల కొంచెం సానుభూతిగా ఇతర దేశాలు వెళ్లేముందు ప్రధాని ప్రకటించడం అత్యావశ్యకరంగా యున్నదన్నారు. ముఖ్యంగా ఈ ప్రత్యేక రాష్ట్రం కోసం మహిళలు ముందుకు రావాలన్నారు.

శ్రీ గూడూరి రంగారావు మాట్లాడుచూ పి. ఆర్. పి. వాళ్ల అభూయిత్యాలు రోజు రోజుకు మితిమీరిపోతూ ఉన్నాయన్నారు. సమైక్యవాదులుగా ఉన్న శాసన సభ్యులు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత నియోజకవర్గం లోకి వచ్చే అర్హత కోల్పోతారన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం మొట్ట మొదటి నుండి ప్రముఖ పాత్ర వహిస్తూ కృషి చేస్తున్న శ్రీ లక్ష్మన్న, శ్రీ తెన్నేటిని అభినందించాలని కోరారు.

ఆకివీడు 'విద్యార్థి సంఘంచే ఏర్పాటుచేయబడిన యీ బహిరంగ సభకు శ్రీమతి జయమ్మ అధ్యక్షత వహించారు. శాసన సభ్యురాలు శ్రీమతి తమ్మిరెడి మంగతాయారమ్మ, శ్రీమతి మంతెన శీలావతమ్మ, శ్రీమతి ఎం. ఆంజమ్మ మాట్లాడారు. సర్పంచ్ శ్రీ వీరమల్లు రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు. స్థానిక లిస్టెడ్ కంపెనీ మణికి బహూకరించిన కలంను సభలో పాట పెట్టగా సర్పంచ్ రామకృష్ణారావు 25 రూపాయలకు పాడారు. సొమ్మును ఎన్. జి. వో.ల విధికి సమర్పించారు.

ప్రత్యేకరాష్ట్రంకోసం ఆకివీడు పట్టణంలో నిత్యమూ రిలే నిరాహారదీక్షలో వివిధ సంఘాల వారు పాల్గొనుచున్నారు. ఐక్య కార్యాచరణ సమితి పిలుపునందుకొని నిన్న సుమారు300 మంది సామూహిక నిరాహారదీక్షలో పాల్గొన్నారు. వీరిలో అధిక సంఖ్యలో బాలురు బాలికలు పాల్గొనటం విశేషం. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన యీ నిరాహారదీక్షలో ఆకివీడు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. నిన్న సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ సుమారు 500 మంది మహిళలు స్థానిక మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎం. ఆంజమ్మ అధ్యర్యంలో ఆకివీడు పట్టణంలో వూరేగింపు జరిపారు. కైకలూరు శాసన సభ్యురాలు శ్రీమతి కమ్మిలి మంగతాయారమ్మ, గుడివాడ విద్యార్థిని కుమారి మణి, భీమవరం మహిళా మండలివారు యీ వూరేగింపులో పాల్గొన్నారు.

భీమవరంలో

ఐక్య కేంద్ర కార్యాచరణ సమితి పిలుపు నందుకుని, నిన్న భీమవరం పట్టణంలో– 1500 మంది సామూహిక నిరాహారదీక్ష జరిపారు. భీమవరం తాలూకా కార్యాలయం వద్ద వందిరిలో పట్టణ ప్రముఖులు, సమితి అధ్యక్షులు, విద్యార్థులు, డాక్టర్లు, న్యాయవాదులు, అధ్యాపకులు, ఎన్. జి. వో.లు మొదలగువారు పాల్గొన్నారు.

అత్యవసర సరకుల రవాణా నిర్వహణలో ప్రజల సహకారం

దక్షిణ మధ్యరైల్వే ప్రకటనలో

విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 12 : దక్షిణ మధ్యరైల్వే అధికారులు ఒక పత్రికా ప్రకటనలో యీ విధంగా తెలియ చేస్తున్నారు:–

ముల్కీ నిబంధనల సమస్యపై ఆందోళన సందర్భంగా, ప్రధానంగా దాదాపు గురి అవుతున్నందున దక్షిణ మధ్యరైల్వేకు తీవ్రమైన నష్టం కల్గటమే కాకుండా, ఆంధ్ర ప్రాంతంలోను, ఇంకా దక్షిణ ప్రాంతాలలోను ఆర్థికవ్యాకలాపాలకు తీవ్ర విఘాతం ఏర్పడింది.

ఉత్తరం వైపు నుంచి దక్షిణం వైపు తూర్పు వైపు నుంచి దక్షిణం వైపు, ప్రయాణికుల రాకపోకలకు, సరుకుల రవాణాకు తీవ్రమైన అంతరాయం కలిగినది. క్లిష్ట పరిస్థితులు ఈలా ఉన్నప్పటికీ, ప్రజలకు పరిశ్రమలకు అవసరమైన అపార ధాన్యాలు. బొగ్గు మొదలగు అత్యవసర వస్తువుల రవాణా సాగించుటకు రైల్వే సాయశక్తుల కృషి చేస్తున్నది. ముడి పదార్థాలు లేక విద్యుదుత్పత్తి లేకపరిశ్రమలలోపనికివిఘాతం కలిగింది. అత్యవసర సరుకుల రవాణా నిరంతరాయంగా నిర్వహించంటలో ప్రజల సహకారాన్ని దక్షిణ మధ్య రైల్వే అర్థిస్తున్నది.

బెజవాడ వైద్యసంఘం కృతజ్ఞత

విజయవాడ, ఫిబ్రవరి 12: బెజవాడ మెడికల్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత క్లినిక్‌కు అయిదు వేల రూపాయలు విరాళంగా యిచ్చిన తెలుగు సినిమా పరిశ్రమ మానవతానిధి మద్రాసు వారికి బెజవాడ వైద్య సంఘం వారు కృతజ్ఞత తెలియజేస్తున్నారు. విజయాపిక్చర్స్ శ్రీ డాలా నిర్వహణలో ఈ విరాళం వారు అందజేశారు.

ఉద్యమంపట్ల మాజీ పాలకుల వైఖరి

తూర్పుగోదావరి పరిషత్ అధ్యక్షుని విమర్శ

కాకినాడ, ఫిబ్రవరి 12:ఆంధ్రప్రదేశ్‌లో ఈ నాడు పాలనాధికార దుర్వినియోగం వల్ల అమాయ్యమైన విషాద సంఘటనలతో అయోమయ స్థితి ఆలముకొన్నదని, 16 సంవత్సరాలుగా ఎంతో ఓపిక ప్రదర్శించినా సహనం బలహీనతగా తీసుకోవడం జరిగిందని రాజధాని నగరంలో ఆంధ్రులు ద్వితీయశ్రేణి పౌరులుగా ప్రకటనవలసిన దుస్థితికారకులుఆంధ్రప్రదేశ్ పాలనాధికారమ వారనితూర్పుగోదావరి జిల్లాపరిషత్‌అధ్యక్షుడు శ్రీ ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రజలను కులమత వర్గ విభేదములతో విడదీసి, స్థానికులంతో ఉద్యమాన్ని అణచివేయ గలమన్నదీమాతో కేంద్రంలోని అధిష్టాన వర్గీయులకు చెవుతూ మహాదారుణ కాండకు దారితీసి రాష్ట్రాన్ని ప్రస్తుత స్థితికి తెచ్చిన పాలకులకు సదవీయుతియేనా చారిత్ర శిక్ష అని శ్రీ సత్యనారాయణరావు ప్రశ్నిస్తున్నారు. నీతి నిజాయితీ, శక్తిసామర్థ్యాలు గల వారినే పరిపాలనా యంత్రాంగంలోకి రానీయాలన్నారు.

ముల్కీ నిబంధనల శాసనంవల్ల స్వరాజధానిలో జరిగిన అవమానాన్ని భరించలేకప్రజా సముద్రం వెల్లువై వచ్చింది ప్రత్యేకఆంధ్ర ఉద్యమం. ఆలాంటిసానుభూతి లేక పోగా ఆంధ్ర హృదయాలు గాయ పడుచున్నాయనుకుల ప్రకటనలు చేయడంలో విజ్ఞత ఏమున్నదన్నారు.

పదవుల నుండి వైదొలగిన పరిపాలనాధికారం చేయుజారి పోయినా ఆంధ్రులపై గల ద్వేషంతో ఢిల్లీ యాత్రలుచేస్తూ కాంగ్రెస్ ప్రతిష్ఠ ఆంధ్రలో కొంత కాలం దెబ్బతిన్న ఫరవాలేదు ఆంధ్రను విడదీయరాదు అని అధిష్ఠాన వర్గానికి చెప్పే వారి ప్రవర్తనమ శ్రీ సత్యనారాయణరావు విమర్శించారు.

ఆంధ్ర ప్రాంతంలో పాగుతున్న ఉద్యమం ధనిక వర్గాల ఉద్యమమని చెప్పి అమాయకుల ప్రాణ నష్టానికి ఆస్తి నష్టానికి కూడా కారకులు కావడం జరిగింది. తిరిగి ఆదే కక్షు అంచనాతో కాంగ్రెసు ప్రతిష్ట కేమి భయములేదని మాజీ పాలకులు చెపుతున్నారని, వీరి ప్రవర్తనను కేంద్రం గ్రహించాలని అన్నారు.

విలక్షణరాసులై వినాశకరశక్తి పోకుకులయ విలిపిల్లు పాలనాధికారులకు పార్లమెంటు సమక్షంలో న్యాయ విచారణ వంటివి ఉంటే బాగుండేదికదా అని శ్రీ సత్యనారాయణరావు పేర్కొన్నారు.

విజయవాడ పోలీసు కంట్రోల్‌రూమ్‌వద్ద ఆంధ్ర ప్రజాసంఘంవారు, ప్రభుత్వకళాశాల కార్యాచరణ సంఘంవారు పికిటింగ్ చేస్తున్నదృశ్యం

బసిరెడ్డి ప్రభృతులు ప్రధాన మంత్రితో చర్చలు జరిపే అవకాశం

కేంద్రమంత్రి కె. ఎల్. రావుతో సమాలోచన : బి. వి. ఎప్పుడు వచ్చేది ఢిల్లీలో సమాచారం అందని స్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి11:కాంగ్రెసుఅధిష్ఠాన వర్గంతో చర్చలు జరిపేందుకు ఇక్కడకు వచ్చిన పేర్పాటువాదులైన ఆంధ్రనాయకులు మాజీమంత్రులు శ్రీయుతులు పి. బసిరెడ్డి, కృష్ణమూర్తినాయుడు, మూర్తిరాజా నేడు ప్రధాన మంత్రిని కలుసుకొనగలమని ఆశిస్తున్నారు. వారు కాంగ్రెసు అధ్యక్షునితో నేడు లేదా రేపు రెండవ విడత చర్చలుజరుపవచ్చు.

వీరు నిన్న కేంద్రమంత్రిడా. కె. ఎల్. రావును కలుసుకొనడం మినహా మరేమీ జరుగలేదు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సహా తమ సహచరులతో కొందరితో మాట్లాడడానికి వారు ప్రయత్నించారు గాని, కమ్యూనికేషన్ సదుపాయాలు దెబ్బతినడంవల్ల వారిప్రయత్నం నెరవేరలేదు.

ఈ ముగ్గురు నాయకులు—శ్రీయుతులు బసిరెడ్డి, కృష్ణమూర్తినాయుడు, మూర్తిరాజా– నేడు ప్రధాన మంత్రిని కలుసుకొనగలమని ఆశిస్తున్నారు. వారు నేడు లేదా రేపు కాంగ్రెసు అధ్యక్షునితో రెండవ విడత చర్చలు జరుపవచ్చు.

ప్రస్తుత సమస్యను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్‌ను విభజించడం వినా ప్రత్యామ్నాయ మార్గం లేదని తాము భావిస్తున్నట్లు ఈ ముగ్గురు పేర్పాటు వాద నాయకులు నిన్న సాయంత్రం పత్రికా విలేకరులకు చెప్పారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇక్కడకు రావడం గూర్చి ఇంత వరకు ఎలాంటి సమాచారం అందలేదు. ఢిల్లీ చర్చలకుఆహ్వానించబడిన చలువురు కాంగ్రెసు వాదులలోనూ, మాజీ మంత్రులలోనూ శ్రీ సుబ్బారెడ్డి ఒకరు.

ఈ 14వ గుంటూరులో ప్రజాపరిషత్తు కార్యవర్గ సమావేశం

గుడివాడ, ఫిబ్రవరి 12: రాష్ట్ర ఆంధ్ర ప్రజాపరిషత్ కార్యవర్గపు అత్యవసర సమావేశం ఈ 14వ తేదీ ఉదయం 10 గంటలకు, గుంటూరులో జరుగుతుందని, ఉద్యమ ఉధృతిని సమీక్షించి, ప్రజాపరిషత్ పటిష్టతను గూర్చి చారిత్రాత్మకమైన నిర్ణయాలు గైకొన బడుతాయనీ, సర్దార్ అచ్చన్న అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సభ్యులంతా పాల్గొనాలనీ కోరుతున్నామనీ ఆంధ్రప్రజా పరిషత్తు కార్యదర్శి శ్రీ యలమంచిలిశివాజీ తెల్పారు.

ఉద్యమంలో చేరని పోలీసులకు సాంఘికంగా బహిష్కరణ

—ఆంధ్రసేన విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 12 : ఆంధ్రసేన అధ్యక్షుడు మాదాల జానకిరాం, సలహా సంఘ సభ్యులు శ్రీ ఎన్. వెంకట్రావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:—

ఆంధ్రుల భావి భాగ్యోదయం కోసం జరుపుతున్న ప్రస్తుత ఈ మహోజ్వల మంలో, ఆంధ్రులైన పోలీసు వారు చేరకపోగా, ఉద్యమకారుల ఆచూకీ తెలిసి, వారి అరెస్టులకు కారకులవుతున్న ఆంధ్ర పోలీసులు క్షమించరానినేరం చేస్తున్నారని ఆంధ్ర సేన భావిస్తున్నది.

సి. ఆర్. పి. వారి చర్యలవల్ల ఆంధ్ర ప్రాంత పోలీసువారు నిస్పృహ చెందియున్నారు. వారిలో కరిగిన నిస్పృహను ఆసరాగా చేసుకొని ఆంధ్ర పోలీసులలో ఉన్న ఆంధ్రత్వాన్ని మేల్కొలిపి, వారిలో ప్రవహిస్తున్న రక్తం ఇతరులది కాదనీ, ఆంధ్రులదేనని తెలుసుకున్నట్లు ఉద్యమకారులు కృషి చేయాలి.

ఆంధ్ర పోలీసులు తమలో ఉన్న క్రమశిక్షణ వల్లగాని, ఆ శాఖలో ఉన్న వ్యక్తుల మనస్తత్వం వల్లనైతేనేమి, పనులలోకి వెళ్లాలని తీర్మానించేట్లయితే, ప్రతి పోలీసు ఉద్యోగి ఇంటికి ఆంధ్రసేన మహిళాసభ్యులు వెళ్లి, ఇళ్లలో ఉన్న స్త్రీలకు నచ్చ చెప్పాలి. ఈ ఉద్యమంలో పురుషులు కంటే స్త్రీలే ముందున్నారు.

ఈ పని చేసిన రోజున ఆంధ్ర సేన కార్యక్రమం తప్పక విజయవంతం అవుతుంది. పోలీసువారు ఉద్యమంలో చేరడానికి నిరాకరించినట్లయితే, వారిని వారి కుటుంబాలవారిని సాంఘికంగా బహిష్కరించడం అవసరం. హోంగార్డులను కూడా విధి నిర్వహణకు వెళ నీయకుండా చేయవలసి ఉన్నది."

సోడాల నిషేధంపై విమర్శ

పెక్కు పట్టణాలలో ప్రభుత్వం వారు సోడాలను నిషేధించుటను గుంటూరు ఆంధ్ర సేన తీవ్రముగా గర్హిస్తున్నది. సోడా కార్మికులు కేవలము సోడాలకు వచ్చు ఆదాయముతో జీవితకెడి పేదవారు. ఉద్యమం సంధర్భముగా శాంతి భద్రతలే పరిరక్షణ అనుపేరుతో ప్రభుత్వము సోడాలను నిషేధించుట, పేదసోడా కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయుటకు దారితీసినది.

గరీబీ హటావో అనే నినాదాలిచ్చే ఇందిరా ప్రభుత్వం పేదవారి నోళ్ల కొట్టుటలో అంతర్య మేమిటని ఆంధ్రసేన ప్రశ్నిస్తుంది. వెంటనే ప్రభుత్వము సోడాలపై ఉన్న నిషేదపు ఉత్తర్వులను రద్దు చేసి, వారికి జీవనోపాధి కల్పించవలసినదిగా ఆంధ్రసేన ప్రభుత్వాన్ని కోరుచున్నది. అటుల చేయనిపక్షంలో సోడా కార్మికులకు జీవనభృతిని కల్పించవలెనని ఆంధ్రసేన కోరుతున్నదని శ్రీ వేగి అప్పలనాయుడు తెలియ జేస్తున్నారు.

గుంటూరు ఆంధ్రసేన వారి పర్యవేక్షణలో ఈ క్రింది ప్రాంతాలలో ఆంధ్రసేన శాఖలు ఏర్పాటు చేయబడినవి :

పరచ్చూరు, పిరన్నపాలెం, ఉప్పులూరు, ఇడుపులపాడు, ఇంకొల్లు, పూనాపాడు, పంకాయలపాడు, ఎర్రంపాలెం, నూతలపాడు, దగ్గుపాడు, కుల్లావారిపాలెం, పెద్దివారిపాలెం, తిమ్మరాజుపాలెం, ఆన్నంబొట్లవారిపాలెం, మిట్టపాలెం, అన్నవరం, ఉప్పులపాడు, నాగబైరవపాలెం, కుక్కపల్లివారిపాలెం, తుర్లపాడు, పాలపర్రు, పేలూరు.

పై గ్రామాలలో మొత్తం 300 మంది ఆంధ్రసేన సభ్యులుగా చేరినారు. ఆంధ్ర సేన కేంద్ర కార్యవర్గం యిచ్చిన ఆదేశాలను అమలుపరుచుటకు ప్రత్యేకాంధ్ర సాధనకొరకు ఎలాంటిత్యాగాలనైనా చేయుటకు సంసిద్ధులుగా ఉన్నామని ప్రతిన చేసినారు.

గుంటూరు జిల్లాలో ఆర్. టి. సి. బస్సుల బహిష్కరణ

కాకాని బ్రిగేడ్ నాయకుని విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 12: అన్నిజిల్లాలలోను ఆర్. టి. సి. బస్సులు నడవకపోయినా గుంటూరు జిల్లాలో సి. ఆర్. సి. బస్సులతో నడుపుతున్నారని, అందువల్ల గుంటూరు జిల్లా ప్రజలు వాటిని బహిష్కరించాలనీ గుంటూరు, బందరు జిల్లాలకాని బ్రిగేడ్ అర్గనైజర్ శ్రీ కె. కిశోర్‌బాబు విజ్ఞప్తి చేశారు.

బంద్‌లపై పరిమితికి విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 12 : తరచుగా బంద్‌లకు పిలుపులు ఇవ్వటం వలన ప్రజలు ఇక్కట్లు పాలుగావటం తప్ప ప్రభుత్వానికి దీనుకుట్టినట్టు కూడా అనిపించదు. ముఖ్యముగా వ్యాపారస్తులు, వేరే ప్రాంతములనుండి వచ్చి దిగబడి పోయిన ప్రజలు పడుతున్న బాధలు వర్ణనం చేయ నవసరంలేదు. దీనివలన ప్రజలలో తీవ్ర అసంతృప్తి కలుగుతుంది. కనుక ఇకపై పక్షం రోజులలోపు బంద్‌లకు పిలుపు యివ్వరాదు. అదైనా రాష్ట్ర పరిధిలోపు బంద్‌లకు పిలుపు యివ్వరాదు అని పాట్టి శ్రీరాములు ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ ఎన్. సి. భగవాన్‌దాస్, నేతాజీ ప్రెండు సొసైటీ కార్యదర్శి రవిచంద్ర, కేంద్రకార్యాచరణ సమితి వారిని, విద్యార్థులను, తదితర కార్యాచరణ సమితుల వారిని కోరుతూ ఒక ప్రకటన చేశారు.

శ్రీ బహుగుణ స్పష్టీకరణ

తగులబెట్టిన పోస్టు ఆఫీసుల పునర్నిర్మాణంత్వరలో జరుగదు

బెంగుళూరు, ఫిబ్రవరి 12 : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆందోళన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో తగులబెట్టిన తపాలా కార్యాలయాలను, టెలిఫోను ఎక్స్ఛేంజీలను అధ్యతనభాలో పునర్నిర్మించరని కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ చెప్పారు.

మానవుడు చేసిన విధ్వంసకాండకు గురయిన వాటిని పునర్నిర్మించడానికి బడ్జెట్‌లోని పరిమిత నిధులను ఉపయోగిస్తే దేశంలోని మిగతా ప్రాంతాలలో కమ్యూనికేషన్ విస్తరణ కార్యక్రమాలకు అంతరాయం కలుగుతుందని ఆయన పత్రికలవారితో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ధ్వంసమైన తపాలా కార్యాలయాలు, టెలిఫోను ఎక్స్ఛేంజీలు ప్రభుత్వ ఆస్తులు నష్టంకు సాక్షులుగా ఉండ గలవన్నారు.

ఆందోళన కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు చేరవలసిన ఏడువేల మెయిల్ సంచులు (తపాలా) వివిధ ప్రాంతాలలో నిలవ ఉండిపోయాయని, వాటి సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నదని ఆయన అన్నారు.

ఆందోళనకారులు ధ్వంసం చేసిన రైల్వే స్టేషనులను కొన్నాళ్ల వరకు బాగు చేయమని రైల్వే మంత్రి కూడా ఈ వరకే ప్రకటన చేసి ఉన్నారు.

పొన్నూరు యువసేన కార్యదర్శి మృతి

పొన్నూరు, ఫిబ్రవరి 12: పొన్నూరు యువసేన కార్యదర్శి, నవభారత్ మెడికల్ అధినేత శ్రీ జె. వీరరాఘవరావు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిన్న సాయంత్రం మరణించారు. ఆయన వయస్సు 22 సంవత్సరాలు. ఆయన పొన్నూరుకు మోటారు సైకిలు పై తిరిగి వస్తుండగా పచ్చలతాడి వద్ద ప్రమాదం జరిగింది. ఆయనను గాయాలతో గుంటూరుఆసుపత్రికి చేర్చారు. కాని ప్రయోజనం లేకపోయింది.

పొన్నూరు పురపాలక సంఘం కార్యాలయం పై డిసెంబరు 28 న జై ఆంధ్రపతాకం ఆవిష్కరించినందుకు ఆయనకుశిక్షపడింది.

పొన్నూరు యువసేన అధ్యక్షుడు శ్రీ దోరడ్ల సత్యనారాయణ, సభ్యులు శ్రీ వీరరాఘవరావుమృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ తీర్మానం చేశారు.

ఉద్యమానికి సినీ కళాకారుల మద్దతు

—ఎన్. టి. రామారావు హామీ

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, ఫిబ్రవరి 12: "ఎంతటి మహోన్నత యుక్తమైనా ప్రజాభిప్రాయాన్ని మన్నించి తీరాలి. దాన్ని ఎదిరించే శక్తి ఎవరికీ ఏ ప్రభుత్వానికీ లేదు. ప్రత్యేక రాష్ట్ర వాంఛ ప్రజా ఉద్యమంలో పెల్లుబికినప్పుడు ఆంధ్ర, తెలంగాణా ప్రజలు సోదరభావంతో విడిపోవడమే మంచిదని వారియొక్క మనోభావాన్ని గుర్తించి వెంటనే రెండు రాష్ట్రాలుగా విభజించాలని" కోరుతూ పద్మశ్రీ, పటరత్న శ్రీ ఎన్. టి. రామారావు నిమ్మకూరు గ్రామములో నిన్న సాయంత్రం అక్కడకు వూరేగింపుగా వచ్చిన కొన్ని వేలమంది మహిళలకు వందేళిమివారు.

గుడివాడతాలూకా మహిళామ తల్లులకు సోదరులకు సుస్వాగతం అన్నారు.

ప్రత్యేకరాష్ట్ర ఉద్యమంలోసినీకళాకారులు ఎప్పుడూ ప్రజల వెనుక ఉండి వారి మనోభావాన్ని గుర్తించి వారికి సహాయ సంపత్తు లివ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా వున్నారు. ప్రత్యేక రాష్ట్రం రావడం తథ్యం "జై ఆంధ్ర" అంటూ శ్రీ రామారావు నినాదం చేసినప్పుడు సుమారు 100 వాహనాలలో వున్న కొన్ని వేల మంది మహిళలు ఉప్పొంగి ఉత్సాహంతో జైఆంధ్ర నినాదం చేశారు.

నిన్న మధ్యాహ్నం 1 గంటకు గుడివాడ అమరవీర చౌక్‌నుంచి దాదాపు 100 చిన్న కార్లు, బస్సులు, ట్రాక్టర్లలో గుడివాడ తాలూకా ప్రజాపరిషత్, పట్టణ కార్యాచరణ సమితి మహిళా విభాగం, ఆంధ్రసేన మహిళా విభాగాల ఆధ్వర్యాన వేల సంఖ్యలో బ్రహ్మాండమైన మహిళ ర్యాలీ బయలుదేరింది. దీనిలో బాలికలు, మహిళలు, పృథులు సైతం జైఆంధ్ర, వీరకాకాని ఆశయం నెరవేరాలి, కాకాని ఆశయం ప్రత్యేక రాష్ట్రం, రక్తం చిందిస్తాం రాష్ట్రం సాధిస్తాం, అనే నినాదాలతో దొండపాడు, మోటూరు, చేటువల్లి, ముదివేపల్లి, గురజ, విన్నకోటల మీదుగా గుడ్లవల్లేరు చేరగా అక్కడనుంచి వూరేగింపు డోకిపర్రు, పెరికీపల్లి, జజ్జావరం, నిమ్మకూరు వచ్చింది.

శ్రీ ఎన్. టి. రామారావు స్వగ్రామమైన నిమ్మకూరులో శ్రీ రామారావు మహిళలకు స్వాగతం చెప్పారు. అక్కడ వూరేగింపులో ఉన్న మహిళలపై కొందరు చెట్లపై నుంచి పూలవర్షం కురిపించారు. కొన్ని వేలమంది శ్రీ ఎన్. టి. ఆర్. సందేశాన్ని ఆలకించారు. ప్రతి గ్రామంలోను గ్రామస్తులు జైఆంధ్ర నినాదాలతో స్వాగతం చెప్పి, అలసి సొలసిన ప్రదర్శకులకు మంచినీరు వస్త్రాలు చేశారు. వూరేగింపు పామర్రు మీదుగా ఎంమర్రు, పెదమద్దాలి, ఈడుకుమద్దాలి, పెదపారు వూడి వెంట్రప్రగడ, దోసపాడు, గుడివాడకు దాదాపు రాత్రి 10 గంటలకు తిరిగి వచ్చింది. వూరేగింపులో ఉన్న మహిళలకు పెరికీపల్లి, ఎంమర్రు మున్నగు గ్రామాలలో మజ్జిగ, పులిహోర, ఆరటిపండ్లు, మంచినీరుఅలపట తీర్చారు. వూరేగింపులో పైన పేర్కొన్న గ్రామాలేగాక బొమ్మలూరు, జమిగిల్పేపల్లి, నూజెళ్ల, సేరీకల్వ వూడి, తంగిడాల, తేవూరు అంగలూరు మున్నగు పెక్కు గ్రామాల నుంచి మహిళా విభాగాల వారు దీనిలో పాల్గొన్నారు.

ఎం. ఎల్. సి. శ్రీమతి వల్లభనేని కమల కుమారి ,జిల్లాపరిషత్తు సభ్యురాలు శ్రీమతి ఈడుగంటి బావమ్మ, ఈ వూరేగింపుకు నాయకత్వం వహించారు.

ముస్లింల ఊరేగింపు

నిన్న సాయంకాలం గుడివాడలో సుమారు 4 వందల మంది ముస్లింలు ట్రాక్టర్లు లారీలలో సుమారు 27 వాహనాలలో సి. ఆర్. పి. గో బ్యాక్, ప్రత్యేక రాష్ట్రం కావాలి అనే నినాదాలతో పట్టణ ప్రధాన వీధులలో బ్రహ్మాండమైన వూరేగింపు జరిపారు. ఈ వూరేగింపులో స్థానిక కాసనసభ్యులు శ్రీ కటారి సత్యనారాయణరావు, శ్రీ రావిశోభనాద్రి చౌదరి, శ్రీ ఎం. వి. ఎస్. బ్రహ్మానందం, శ్రీ షేక్ పండూసాహెబ్ ప్రభృతులు పాల్గొన్నారు.

సామూహిక నిరాహారదీక్షలు

విజయవాడ, ఫిబ్రవరి 12: జైఆంధ్ర కార్యాచరణసమితిపక్షాన ఇక్కడ సత్యనారాయణపురం శివాలయం వీధిలో ఏర్పాటు చేసిన శిబిరంలో 120 మంది వెయ్యి సామూహిక నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

శ్రీయుతులు శిరిపురపు కోటేశ్వరరావు, షేక్ బాషిం, శృంగవరపు జగన్నాథం జంధ్యాల మహాపాత్రుడు, ఎం. మురళీకృష్ణ, టి. సి. లింగం, ఎం. వి. ఆర్. కె. శర్మ, సిహెచ్. సూర్యనారాయణమూర్తి, కె. వి. వెంకటకృష్ణయ్య, ఎ. వి. సుబ్బారావు ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీమతి విమల, కుమారి వి. జానకి, ఎం. విజయలక్ష్మి, బి. కల్యాణి, కె. విజయలక్ష్మి ప్రభృతులు ఉన్నారు. శ్రీ ఎం. మురళీకృష్ణ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

సాయంత్రం శ్రీ మంతర శకరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు శిరిపురపు కోటేశ్వరరావు, పి. సోమసుందరం, పి. రాధాకృష్ణమూర్తి, డా. పి. ఆర్. సూర్యప్రకాశరావు, మహాపాత్రుడు, డి. ఎల్. ఎన్. శర్మ ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ మురళీకృష్ణ స్వాగతం పలికారు. శ్రీ ఎం. వి. ఆర్. కె. శర్మ వందన సమర్పణ చేశారు.

నవ్యాంధ్ర కళాసమితి

ఆంధ్ర ఉద్యమానికి, అమరవీరుల కుటుంబాలకు, ఎన్. జి. ఓ. ల కుటుంబాలకు సహాయం చేయడానికి యువకళాకారులను ప్రోత్సహించి సంగీత నాటక కార్యక్రమాల ద్వారా విరాళాల సేకరణకు నవ్యాంధ్ర కళాసమితి కృషి చేస్తుందని ఆర్గనైజర్ ఎం. నాగరాజశేఖర్ తెలియజేస్తున్నారు. సత్యనారాయణపురం పురుషోత్తం వీధిలోని కార్యాలయం వద్ద గాని, ప్రగతి బుక్ సెంటర్ వద్దగాని వివరములు తెలుసుకోవచ్చును.

శ్రీ ఎం. ఆర్. ఆమంచి అధ్యక్షులు, శ్రీ కె. సుధాకర్ కార్యదర్శి, శ్రీ ఎన్. వెంకటలక్ష్మణం కోశాధికారి, శ్రీ ఎం. జనార్దనరావు నిర్వహణలో కార్యవర్గం ఏర్పాటయింది.

పతాకావిష్కరణ

సత్యనారాయణపురంలో నెహ్రూచౌక్‌వద్ద బి. ఎస్. సోమ్యేందుకుమార్ (5 సం) కె— ఆంధ్రపతాక ఆవిష్కరణ గావించారు. శ్రీ శాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రాజరత్నం, కలపటపు రామమోహనరావు, మున్నంగి నారాయణరావు, గోపి వెంకటేశ్వర్లు, రభుం ప్రభృతులు ప్రసంగించారు. బాలలకు మిఠాయి పంచి పెట్టారు. శ్రీ వరప్రసాద్ నిర్వహణలో వూరేగింపు జరిగింది.

జ్యోతి బాలమందిర్

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన ఉద్యమ సందర్భంగా జ్యోతి బాలమందిర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఉపాధ్యాయులు నిన్న ఉపవాసదీక్ష పాటించారు. శ్రీమతి బి. పూర్ణశ్రీ ఆధ్వర్యంలో ఈ నిరాహారదీక్ష కార్యక్రమం సాగింది.

వీరవాసరంలో వై. సోమేశ్వరరావు ఆమరణ నిరాహారదీక్ష

వీరవాసరం, ఫిబ్రవరి 12 : ఇక్కడ వీరకాకాని చౌక్‌లో విద్యార్థి కార్యాచరణ సంఘ శిబిరంలో శ్రీ వై. సోమేశ్వరరావు (ఎన్. జి. ఒ) ఈ నెల 2వ తేదీ నుంచి ఆమరణ నిరాహార దీక్ష జరుపుతున్నారు. ఆయన ఇప్పటికి ఆరు పౌనుల బరువు కోల్పోయారు.

వీరవాసరం కార్యాచరణ సమితి వారు వీరవాసరం తదితర గ్రామాలలో లియ్యాంసేకరించి, ఎన్. జి. ఒలకు పంచి పెట్టారు.

ఎన్. జి. రంగా పర్యటన కార్యక్రమం

విజయవాడ, ఫిబ్రవరి 12 : శ్రీ ఎన్. జి. రంగా వివిధ జిల్లాలు యీ క్రిందివిధముగా పర్యటిస్తారని ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ చమర్తి వెంకటేశ్వరరావు తెల్పారు.

13— నిడుబ్రోలు, 15—అంగలూరు, 16—ఏలూరు, రాజమండ్రి, 17—పామర్రుకోట, తుని, 18, 19—అనకాపల్లి, విశాఖపట్నం, 20—శ్రీకాకుళం, 21— సోంపేట, టెక్కలి, ఇచ్ఛాపురం, 22—చీరాల, నాపాడ, 23—విశాఖపట్నం, 24, 25—తూర్పుగోదావరి, 26—పశ్చిమ గోదావరి, 27 విజయవాడ.

బందరులో బాలవాహిని ఊరేగింపు

బందరు, ఫిబ్రవరి 12 : మొన్నయ

గంటల పంచాంగం

శ్రీ పరీధావినం. మాఘ శుద్ధ ఏకాదశి
1973 ఫిబ్రవరి 13 మంగళవారం
శుద్ధ ఏకాదశి రా. 11-52, మృగశిర స. 12-30, వర్జ్యం రా. 8-20 ల 9-50 కు.
1973 ఫిబ్రవరి 14 బుధవారం
మాఘ శుద్ధ ద్వాదశి రా. 9-34, ఆర్ద్ర స. 10-53, వర్జ్యం రా. 10-06 ల 11-36 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒకరోజుని యెవరించిన
దరవా యుత్రియుసు అది మావలనువె కసు ద
వొరులకు నది పీయుకుమి
పరాయణము కరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము.)

శ్రీ పరీధావి నం. మాఘ శుద్ధ ఏకాదశి
మంగళవారం

ఢిల్లీకి వెళ్లినవారి కర్తవ్యం

కొందరు ప్రత్యేకాంధ్ర నాయకులు ఢిల్లీలో కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో చర్చలు జరుపుతున్నారు. వారు కార్యాచరణ సంఘం సభ్యులుగా కాక తమ 'వ్యక్తిగత హోదా'లో మంతనాలు జరుపుతున్నారుట. కేంద్ర నాయకులతో చర్చలు తమకి అనుకూలంగా లేక పోయినట్లయితే తప్పించుకునేందుకు ఈ మాధ్యమయిన లేదా ఉపయోగపడవచ్చు. కాని, మాజీ కాంగ్రెసు వారయిన ప్రత్యేకాంధ్ర రాష్ట్రవాదులు ఈ అవకాశాన్ని ఒక విధంగా నయినా చక్కగా వినియోగించుకొన వచ్చు.

1969 ప్రాంతంలో 'తెలంగాణా ఉద్యమం' పెద్దది కావటం మొదలయిన కాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ అవతరణ వెనుక ఉన్న వప్పందాల వివరాలు సామాన్య జనానికి ఎందరికో తెలియ వచ్చాయి. పెద్ద మనుష్యుల వప్పందం ఎందరో శాసన సభ్యులకే రహస్యంగా ఉండి పోయినదని అప్పటిలో కొందరు అన్నారు. తెలంగాణా వారికి ముఖ్యంగా రెండు విషయాలమీద తీవ్రమయిన అసంతృప్తి కలిగింది. ఒకటి 'తెలంగాణా మిగుళ్లు', రెండవది ఉద్యోగాలలో సంరక్షణలు.

తెలంగాణాలో చెలరేగిన ఆందోళనని ఉపశమింప చెయ్యటానికి అప్పటి రాష్ట్ర నాయకత్వం కొన్ని మిగుళ్ల లెక్కలని తయారు చేయించింది. వాటిని ఎందరో అప్పుడే ఖండించారు. అప్పుడూ, ఇప్పుడూ కూడా 'మిగుళ్ల'ని గురించి ఆవేశాలకి లోనయ్యే వారు ఒక ముఖ్యమయిన సంగతి మర్చి పోయారనిపిస్తుంది. వెనుకబడిన వారిని ముందుకు తీసుకురావటం సమాజంలో అందరి బాధ్యతకూడా; వెనుకబడిన వారు ఎంతముందుకు వచ్చారు, ఇంకా ఎంత ముందుకు రావాలి—ఇది ఒక్కటే పట్టించుకొనతగిన విషయం. అప్పటి నాయకులు ఎవరికీ నమ్మకం పుట్టించ లేని కొన్ని 'మిగుళ్ల' లెక్కలని తయారుచేసి, వాటిని అప్పటికే అన్యాయం జరిగిందని బాధపడుతున్న వారికి చూపించి వారి ఆమోదాన్ని పొందటానికి పూనుకొనటం ఆశ్చర్యకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న వారికి ఈ సంగతులన్నీ తెలిసినవే. వారు చిత్తశుద్ధితో జరిగిన పొరపాట్లని వప్పుకుని కేంద్రనాయకులకి యథార్థాన్ని తెలియచెయ్యటానికి ప్రయత్నించాలి.

తెలంగాణా ప్రాంతంవారు విద్యలో బాగా వెనుకబడి ఉండడంవలన ఉద్యోగాలలో కొన్ని సంరక్షణలు కల్పించటానికి రాష్ట్ర, కేంద్ర నాయకులంతా కలిసి 1957 లోనే 'పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్' అన్న చట్టాన్ని పార్లమెంటులో ఆమోదింపజేశారు. ఇది 1959 లో అమలులోకి వచ్చింది. దీనికిముందు అయిదు సంవత్సరాలు, తరువాత పదిహేను సంవత్సరాలు గడువు ఇచ్చారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతంవారి మధ్య సమయిక్యతాభావం తగిన మోతాదులో ఉంటే ఇటువంటి చట్టం అవసరం అయ్యేదే కాదేమో అనిపిస్తుంది కాని ఇదికూడా కొన్నికోర్టు తీర్పులవలన రద్దు అయిపోయి ఎప్పుడో నైజాము కాలంలో తయారయిన 'ముల్కీనిబంధనలు' కొత్త ప్రాణం పోసుకున్నాయి. ఇవే కనుక అమలులోకి వస్తే 'ఆంధ్రప్రదేశ్' అన్న రాష్ట్రానికి ముప్పు వస్తుందని కేంద్ర నాయకత్వం పెద్ద మనుష్యుల వప్పందం ద్వారా వచ్చిన పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్‌ని పోలిన 'ముల్కీనిబంధనల' బిల్లుని పార్లమెంటులో ఆమోదింప చేసింది.

ఉద్యోగాలలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందనే వివాదం బాగా పెరిగిపోయిన తరువాత అధికారులు వాంఛూ కమిటీ ద్వారా విచారణ జరిపి అన్యాయాలు చాలా తక్కువగా జరిగాయని తేల్చినప్పటికీ అది వారికి ఏ మాత్రం సంతృప్తి కలిగించినట్లు కనిపించదు. పార్లమెంటు వాటిని రద్దు చేసేదాకా ముల్కీనిబంధనలు చెల్లుతాయని పోయిన అక్టోబరులో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన అనంతరం వెలువడిన ఉద్యోగాల అంకెలని బట్టి ఆంధ్రప్రదేశ్ రాజధానిలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో ఆంధ్రులకన్నా తెలంగాణా వారే అధిక సంఖ్యలలో ఉన్నారని తెలుసుకొనవచ్చు. వీటిని పరిశీలించిన తరువాత ప్రధానమంత్రి పేర వెలువడిన పంచసూత్ర పథకం ఇంకా ఎప్పుడో ఆంధ్రులకి న్యాయం చేకూరుస్తుందన్న వాదానికి అర్థం లేదనిపిస్తుంది.

మొదటినుంచీ ఆంధ్రప్రజల కష్టనష్టాలని చెప్పగలవారులేకనే నేటి పరిస్థితి ఏర్పడింది. రాజకీయాల అవసరాల వలన అయితేనేమి, మరి ఇతర కారణాల వలన అయితేనేమి ఆంధ్ర నాయకులు తమని ఎన్నుకున్న ప్రజలకి ఏవిషయాలలోనూ పూర్తిగా న్యాయం చెయ్యలేక పోయారనిపిస్తుంది. ఢిల్లీలో మంతనాలు జరుపుతున్నవారు యథార్థాన్ని స్పష్టంగా కేంద్ర నాయకత్వానికి చెప్పగలిగితే ఇప్పటికి కొంతకాలంగా ఆంధ్ర ప్రజలని పీడిస్తున్న భయాందోళనలని తొలగించటానికి తగిన 'పరిష్కారం' ఏమిటో కేంద్ర నాయకత్వమే తెలుసుకుని దానికితగిన చర్యలు తీసుకోవగలదని ఆశించవచ్చు.

ఉగాండాకు సహాయం: చైనా రష్యాల ఆత్రం

ఉగాండాలో అన్ని రంగాలనూ ఆ దేశ పౌరులే నిర్వహించాలనే కార్యక్రమాన్ని అధ్యక్షుడు జనరల్ అమిన్ చేపట్టారు. దీనికి రష్యా సుముఖతను వ్యక్తం చేసింది. అంతేకాకుండా ఉగాండా ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంకావడానికి మేము మరింత సహాయపడగలంఅంటూ చైనాతోసహా కొన్నిసోషలిస్టు దేశాలు ముందుకువస్తున్నాయి. జనరల్ అమిన్ ఈ హామీలను పరిశీలిస్తున్నారు.

మాస్కోలోని ఉగాండా రాయబారి లెఫ్టినెంట్ కర్నల్ ఒడోంగా ఆమధ్య జెకోస్లవేకియా, చైనా, ఉత్తర కొరియాలను సందర్శించి వచ్చారు. రష్యావారితో మంతనాలు సాగించారు. ఆ అనంతరం ఆయన అమిన్‌కు చాలా ప్రోత్సాహకరమైన నివేదికలను పంపించారు.

ఉగాండా కోరిన తక్షణం ఏ విధమైన సాంకేతిక సహాయాన్నైనా అందించడానికి సంసిద్ధంగా వున్నట్లు ఈ దేశాలు రాయబారికి తెలియ జేశాయని కంపాలా వర్గాలు అంటున్నాయి. ఈ దేశాలలో ఉగాండావట్ల గల సద్భావాన్నిచూసి ఆయన మురుస్తున్నట్లైపోయారట.

ఆసియా వారి బహిష్కరణవల్ల, బ్రిటిష్, విదేశీ వ్యాపారాల జాతీయీకరణవల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చెయ్యాలని కమ్యూనిస్టు దేశాలు చాలా ఆత్రంగా వున్నట్లు కనిపిస్తోంది.

అమిన్ చర్యలను రష్యా పత్రికలు, మాస్కో రేడియో బ్రహ్మాండంగా ప్రశంసించాయి.

ఉగాండా, తూర్పు జర్మనీలమధ్య వాణిజ్య ఆర్థిక సహకార ఒప్పందాలు జరిగాయి.

కొందరు ఆఫ్రికన్ నాయకులు గుత్త స్వామ్యాన్ని వ్యతిరేకించడానికి వాస్తవికమైన అంచనాలను చేశారని, వాటివల్ల అన్ని దేశాలతోనూ ముఖ్యంగా, సోషలిస్టు దేశాలతో ఆర్థిక, రాజకీయ సంబంధాలను పెంపొందించుకోవాలనే నిర్ణయానికి వారు రాగలిగారని ప్రావ్దాలో ఒక వ్యాసం పేర్కొంది.

సమానత్వం, పరస్పర ప్రయోజనం సిద్ధాంతాల ప్రాతి పదికను సహకారాన్ని పెంపొందించుకోనడం వల్ల అభివృద్ధికి ఎక్కువ అవకాశం వుంటుందని ఆఫ్రికన్ దేశాలు తమ అనుభవం ద్వారా తెలుసుకున్నాయని ఈ వ్యాసం విశదీకరించింది.

ఉగాండా గురించి రష్యా చేసిన వ్యాఖ్యానాల్లో ఎక్కడా బహిష్కరింప బడిన ఆసియా వారి గతి గురించి ప్రస్తావించడం జరుగలేదు.

వ్లాడిమిర్ సిలాంట్యేవ్ అనే రష్యా ఆయన ఉగాండావెళ్లి వచ్చి ఇజ్వెస్తియాలో వ్యాసం రాశాడు. ఈ వ్యాసంలో అమిన్ 'జాతి విచక్షణను' నిర్మూలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆఫ్రికాలో ఇంకా మిగిలివున్న వలస తత్వాన్ని, జాత్యహంకారాన్ని కింపాలా అంతరికి గట్టలేదని కూడా ఆయన రాశారు.

జనరల్ అమిన్ ఆసియావారిని జాతి విచక్షణా దోరణితో చూశారని విమర్శలు వచ్చినందువల్ల ఆయన చర్యను సమర్థిస్తూ పైరష్యన్ యాత్రికుడు ఆయన జాతివిచక్షణను నిర్మూలించినట్లు పేర్కొన్నారు.

జనరల్ అమిన్ కూడా తాము జాతి విచక్షణ చూపించలేదని వాదించారు. నైజీరియా వార్తాపత్రికా 'డైలీటైమ్స్'తో జరిపిన ఒక గోష్ఠిలో ఉగాండావారిని ఆసియన్ల అజమాయిషీనించి తప్పించడానికి దేవుడు తమను పంపినట్లు జనరల్ అమిన్ చెప్పారు. ఆగస్టులో దేవుడు తమకు కలలో కనిపించాడని, ఉగాండా ఆర్థిక వ్యవస్థ ఆఫ్రికావారి చేతుల్లోనే వుండాలంటే, ఆసియన్లను బహిష్కరించమని చెప్పాడనీ అమిన్ అన్నారు. ఇప్పుడు 'ఆసియన్ దోపిడీ దార్లను' తరిమివేసినందువల్ల తాము చాలా ఆనందంగా వున్నామని ఆయన చెప్పారు. —(ఆ. పీ)

టామ్ మొబురు

పాఠకుల లేఖలు

కె. రఘురామయ్యకు విజ్ఞప్తి

అయ్యా, నేడు ఆంధ్రలో జరుగుచున్న మారణ హోమం గురించి మీరు విన లేదా? నేటి యుద్ధసమములో వందలాది యువకులు బలై పోవుచున్నారు గదా! మీరు, మీ మిత్రులు కె.ఎల్.రావు మీ నియోజక వర్గాలను పదిలి ఢిల్లీలో యున్నారు కదా! మీరు గుంటూరు, విజయవాడలను నుంచి గెలిచినది ఆ ప్రజలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించుటకే లేక మరెందుకు! మీ పట్టణములలో కాల్పులు, కర్ఫ్యూలు జరుగుతూ వుంటే మీరు మంత్రులై, వృతిపిరులకు సాను భూతి చెల్పక ఢిల్లీలో కూర్చుని ఉన్నారు కదూ! మీరు కేంద్రప్రభుత్వములో ఏ ప్రాంతమునకు మంత్రులుగా ప్రాతినిధ్యం వహించుచున్నారో, ఆ ఆంధ్రప్రాంతమునకు వచ్చుటకు ధైర్యమున్నదా?

మీరు నిజమైన ప్రజాప్రతినిధులైతే మీ నియోజక వర్గాలకు వచ్చి మా ప్రజావాణిని బలపర్చండి. లేదా మీ పార్లమెంటు సభ్యత్వములకు రాజీనామాలిచ్చి సమైక్యాంధ్ర వివాదములతో గెల్వండి. అప్పుడు మిమ్ములను కేంద్రమంత్రులుగా అందరూ గౌరవించుదురు.

పి. కృష్ణారెడ్డి, బి.కామ్.,
ఆంధ్ర సేన కార్యదర్శి,
పీర్పేడు పోస్టు,
చిత్తూరుజిల్లా.

అధునిక శబ్దరత్నాకరం

1. రాష్ట్రపతి — రబ్బరుస్టాంపు
2. ప్రధాని — పలుక లేనిది
3. మంత్రి — దోదినోంకె సుల్తాన్.
4. సమైక్యవాది — అదృశ్యజీవి
5. ఆంధ్ర, తెలంగాణ — సమాంతర రేఖలు.
6. డెమొక్రసి — హిపొక్రసి
7. రైలు — పట్టాల మీదుగా వెళ్లని వాహనం
8. బస్సులు — పరశురామునికి ప్రియమైనవి
9. అంతరంగికభద్రత చట్టము — అంధుని దగ్గిరచుట్టం.
10. జైళ్లు — జై అన్నవాళ్ల శిక్షలు
11. విద్యాలయం — సి.ఆర్.పి. నివాసస్థలం.
12. అక్షరాభ్యాసం — డవున్,డవున్‌లు నేర్పడం
13. ఆకాశవాణి — హరిశ్చంద్రుని సౌదరీమణి

కారుమూరి మహేశ్వరరెడ్డి
కొల్లిపర
తెనాలి తాలూకా.

న్యాయం జరగాలి

అయ్యా. నేటికి మూడు నెలలుగా సాగుతున్న "ప్రత్యేకఆంధ్ర" సమోద్యమం, మన కేంద్రనాయకుల మార్కుతి కారణముగా విజయవంతమైన గమ్యాన్ని చేరుకొనలేకపోయున్నది. మనఆంధ్రనాయకులు, ప్రలోభాపేక్ష లేకుండ ముందునుండీ ఈ ఉద్యమసారధ్యం నిర్వహించివట్లయితే మన లక్ష్యసాధనకు ఇంత జాప్యం జరుగకపోవును. కాని పదవీ వ్యామోహంతో మన నాయకులు ప్రధాని పంచసూత్ర పథకాన్ని బలపరచి, సమైక్యతావాదాన్ని కొనసాగించుటచే ఈ ఉద్యమం తీవ్రరూపం దాల్చినది. అయినా, ప్రజాపెల్లుబడు ఎవ్వరూ ఆపలేరు. అటు తెలంగాణా ప్రజలు, ఇటు ఆంధ్రులు ముక్తకంఠంతో విభజనను కోరుతుంటే, సమైక్యత, సమైక్యతు అనడం మూర్కత్వం అనుకోవలసిందే. ఈ విషయాన్ని ఇప్పటికైనా కేంద్రనాయకులు గుర్తించడం మంచిది. వీర కాకాని మరణంతో ఆంధ్రనాయకులకు కనువిప్పు కలిగింది. కాని వారిలో కొందరు ఇప్పటికీ కేంద్రనాయకుల అడే తాళపాలం పడుతున్నట్లు గొచరిస్తున్నది. అట్టి గ్రాముఖ వ్యాఘ్రాలు చిత్తశుద్ధితో ప్రత్యేక ఆంధ్రకై పనిచేయలేరు. అట్టి వారిపలవనే కేంద్రనాయకులకు ఆంధ్రులంటే అలక్ష్యం.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ఇతర కేంద్ర నాయకులు, తమ మొండి వైఖరిద్వారా, ఈ ఉద్యమాన్ని బలహీన పరచడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అందుచేతనే సంభాషణలు, సమావేశాలు అంటూ కాలాన్ని వృథా చేస్తూ ఆంధ్రుల సహనాన్ని పరీక్షిస్తున్నారు. దీని వల్ల విద్యార్థులు, ఎన్.జి.వోలు ఎంత బాధపడవలసి వస్తోందో వారికి తెలియకపోవడం శోచనీయమైన విషయం. ఈ అలస్యం కారణంగానే, నేడు విద్యా సంవత్సరం రద్దుచేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఇది కేవలం ఆంధ్రులను అన్ని విధాలా అవమాన పరచడం తప్ప మరేమీ కాదు. కావున "ఆలస్యం అమృతం విషం" అన్న సూక్తిని గుర్తుకు తెచ్చుకొని, రాష్ట్ర విభజన జరిపి, ఉభయప్రాంతాల వారికీ మేలు చేయుగలరని ఆశిద్దాం. ఇంకా ఎక్కువ మంది ప్రాణాలు బలికాకుండానే ఆంధ్రులకు వ్యాయంజరిగి, ఇందిరాగాంధి నియంత అనే కళంకం తెచ్చుకోకుండా ఉంటారని కూడా ఆశిద్దాం.

జె.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
(విద్యార్థి),
ఎమ్.ఎ.ఎల్.కళాశాల,
అనకాపలి.

తోళ్ళ దొంగలు

అయ్యా, మా నిజామాబాదు పట్టణములో కోళ్ళ దొంగతనము ఎక్కువగా జరుగుచున్నది. ఈ కోళ్ళను ఎక్కువగా బీద కుటుంబీకులు ఎక్కువగా పెంచెదరు. ప్రార్థన మేతకు విడిచిన కోళ్ళు సాయంత్రం ఇంటికి వస్తాయో రావో భగవంతునిమీద భారంచేయవలసిందే. బీదరికమువు కొట్టకుండా నేరస్తులను పట్టుకొని శిక్షించవలసిందిగా అధికారులను కోరుచున్నాను.

ఎమ్. గంగాధర్,
రెడ్డి హోటల్,
రాష్ట్రపతి రోడ్,
నిజామాబాద్.

ఆంధ్రులకు మరొసారి అవమానం

ఆర్యా, ఆంధ్రావతరణ జరుగలసుకున్న రోజు దాటిపోయింది. ఆంధ్రుల మరోసారి అవమానింప బడ్డారు. చరిత్ర ఆరంభం నుండి అన్ని విధాల 'ఆంధ్రుడు' అన్యాయాలే జరిగాయి. కాని, ఈనాటి అల్లకల్లోలం ఎన్నడూ జరగంది. 'మానవతా విధి' — లాంటివి మరిన్ని వెలయాలి. ఆంధ్రకళను, కీర్తిని పెంపొందించాలని కంకణం కట్టుకున్న 'చెన్నపురి ఆంధ్ర మహాసభ', 'కళావాహిని' 'కళాభారతి', 'కళాసాగర్', 'కళాప్రియ', 'చేంబర్ అన్ కామర్స్' — ఇంకా ఇలాంటి సంస్థలెన్నో చేబూని విరివిగా విరాళాలు అన్ని రూపాలా అందించి ఆర్కోట్నున్న సోదరులను ఆదుకోవాలి.

రత్నాలంకార శోభిత పుస్పోజ్జ్వల మంద హాస భాసురమైన ఆంధ్రమాత మోము వెలవెలబోయి, అరుణారుణ రక్తపాతాల చిన్నబోయి ఉన్న ఈ తరుణంలో 'మాది చచ్చు రక్తంకాదు. . . . ఆంధ్రుల శౌరుష త్వానికి మచ్చు తునక' — అంటూ ఎలుగెత్తి, "జైఆంధ్ర పతాక" విజయ గర్వంతో స్వేచ్ఛాకాశాన ఎగిరేదాకా నిద్ర పోరాదు — ప్రవాసాంధ్రులందరూ!

చివుకుల భావన్నారాయణ,
మొదలి శ్రీరామప్రసాద్,
9. పాలీస్ క్వార్టర్స్ రోడ్,
మదరాసు—17.

ఆవు దూడ, గాడిద ...?

ఆర్యా! ఆంధ్రప్రాంతంలో నేడు వాడవాడలా విధివిధినా తీవ్రమైన లాఠీ చార్జీలు, బాష్పవాయు ప్రయోగాలు, కాల పరిమితి లేని కాల్పులు, కర్ఫ్యూలూ నిత్య కృత్యములై భయంకరమైన రక్తపాతం జరుగుతుంది.

ప్రజాస్వామిక విలువల్ని పదేపదే వల్లించే యీ కాంగ్రెసు ప్రభుత్వం ప్రత్యేకాంధ్రోద్యమం పట్ల శత్రువైఖరిని చేపట్టి సాయుధ బలాల పాయంతో నిరాయుధుల్ని వందల సంఖ్యలో హత్య గావించి అణచబూనుకోవటం అత్యంత గర్హనీయం. ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్న ప్రతి ఒక్కరూ యీ రాక్షస చర్యలను ఖండించాలి!

ప్రారంభ దశలో వుద్యమ స్వభావమును అర్థం జేసుకొని నిష్పక్షపాతంగా పరిష్కరించుటకు నిమాత్రం చొరవ చూపించక పోగా— వెన్నుపోటు పొడవటానికి ప్రయత్నించటంతో ముల్కీ వ్యతిరేకోద్యమం ప్రత్యేకాంధ్ర ఉద్యమంగా రూపాంతరం చెంది, నేటికి కొరకరానికొయ్యగా మారింది.

ఇందుకు మొత్తంగా కారణం కాంగ్రెస్ ప్రభుత్వమయితే, ఆపార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీ పి.వి. నరసింహారావు ప్రథమ ముద్దాయి. వీరి అవాలోచిత అర్థరహిత ప్రకటనలే కొంతవరకు వుద్యమ తీవ్రతకు దోహదం చేసాయంటే ఎంతమాత్రం అతిశయోక్తి గాదు.

మధ్యవర్తిగా ప్రధాని వెలువరించిన పంచసూత్ర పథకము, దానికి రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖవారి వివరణ "సన్యాసీ సన్యాసీ రానుకున చందం" గా వున్నది.

ఇది రవుడీల గుండాయిజమని, సక్సలైట్ల విచ్ఛిన్నకర చర్యలని, సంఘ వ్యతిరేక శక్తుల అరాచకమని, యీ అభ్యుదయ ప్రభుత్వ (??) ఆర్థిక సంస్కరణములను నిరోధించటానికి కొన్ని బూర్జువా భూస్వామిక శక్తుల కుతంత్రమని, మరి ఏవేవో పరస్పర విరుద్ధ ప్రకటనలు ప్రభుత్వ వున్నత వర్గాల నుండి వినరావటం గొప్పవారి అల్పబుద్ధికి నిదర్శనం.

ఇది కేవలం ఒక రాజకీయ సమస్య. కాబట్టి రాజకీయంగానే పరిష్కారం కనుగొనాలే తప్ప పోలీసు పాయంతో పరిష్కరించటానికి యిది శాంతిభద్రతల సమస్య ఎంతమాత్రం గాదు.

ముఖ్యంగా సమైక్యతా వాదులు ప్రజల ముందు తమ 'పంథా' వివరించుకోవటానికి వీలులేని పరిస్థితులను ప్రత్యేకవాదులు కల్పించటంతో — ఆ కారణంగా తెలుగునాట మెజారిటీ ప్రజలు సమైక్యతనే కోరుతున్నారని కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసి, సమైక్యతను నిలపటం కోసమే, శాంతిభద్రతలను కాపాడటం కోసమే తాను కాల్పులు జరుపవలసివస్తుందని దీమాగా నమర్థించుకోవటానికి అవకాశం కల్పించబడటమే గాక — వర్తమాన రాజకీయ సాంఘిక రంగాలలో అంతంత మాత్రంగా మిగిలివున్న "ఆరోగ్యకర సంబంధాలు" పూర్తిగా పరిహసింపబడుతున్నాయి.

కాన పరిస్థితులింకనూ విషమించక ముందే కేంద్రప్రభుత్వం 'తాను పట్టిన కుందేటి పట్టు'ను విడనాడి, ముల్కీని రద్దుచేసి, అన్ని రంగములలో 2:1 దామాషా పద్ధతి అమలు జరుగునట్లు, చట్టరీత్యా ఉభయప్రాంత ప్రజలకు హామీ యివ్వవలయును. అట్లు సాధ్యము గాదని భావించిన పక్షంలో రాష్ట్రవిభజన వెంటనే చేయుట అత్యంత శ్రేయస్కరము.

ఏమైనా ఆవుదూడ, మా అండ, మా కొండ, అని నమ్మి అధికంగా వోటిచ్చిన వారిని ఆ ఆవుదూడలు రెండూ వేడి గాడిదతన్నుల తంతుండటం తెలుగు ప్రజలు ఎంతైనా గుర్తించుకో దగ్గ విషయం!!

శ్రీమతి కె. శైలాక్రాంతికుమారి,
రెడ్డియార్‌పాలెమ్,
రెండవవీధి, వడమటి తాంబరం,
మదరాసు—45.

ఇదేనా ప్రజాస్వామ్యం!

ఆర్యా, జనసంఘ్‌వారు మూడేళ్ల క్రితం తెలంగాణా వేర్పాటు ఉద్యమాన్ని వ్యతిరేకించారనీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ విభజనను బలపరుస్తున్నారనీ, ఇది రాజకీయాల మూర్ఖపీడ అంతా చెడ్డదనీ ప్రజాస్వామ్యానికి పాలు కలిగించే వైఖరి అని అన్ని ప్రధానిగారు ప్రజలను తుపాకి గుళ్లకెర చేయటమేనా ప్రజాస్వామ్యంలో రాజకీయ ధర్మం? ప్రజాస్వామ్యంలో ప్రజలను పశువులుగా చేసి కసాయివానిలా (సి.ఆర్.పి.వారిచే) ఎదించటమేనా ప్రధాని గారి కర్తవ్యం?

బంగ్లాదేశ్ ప్రజలను విముక్తిపరచేసిన యూహ్యాఖాన్‌ను విమర్శించి, ఎదిరించిన ఇందిరాగాంధియేనా నేటి మన ప్రజాప్రతినిధులను విమర్శిస్తున్నది?

నిజంగా ప్రధానిగారే విమర్శిస్తున్నారా? లేక కమ్యూనిస్టులకు సమాధానం చెప్పకే విమర్శిస్తున్నారా? ఇదేనా ప్రజాస్వామ్యమంటే? ఇదేనా భారత రాజ్యాంగమంటే?

ఏ ప్రజాప్రతినిధులైనా ప్రజలతో మోసగించటానికి ప్రయత్నిస్తే అది కేవలం విరికీ, నదికీ ఎదురు వెళ్లటమేనని ప్రజాప్రతినిధులు గ్రహించి ప్రజలతో ఏకీభవించాలని కోరుతున్నాను.

వరుకుర్తి కృష్ణారావు,
అసిస్టెంట్‌ఫిల్మ్ డైరక్టర్
7. శివప్రకాష్‌ముదలియార్ వీధి,
మద్రాసు—17.

మోడరన్ సమస్యా

ఉన్నది బండెలదొడ్డి ఒక్కటే!

(10రూ. లు బహుమతిపొందిన లేఖ)

మా గ్రామ పంచాయతి వారికి కార్యాలయంలేదు. రేడియో, రీడింగ్ రూము, గ్రంథాలయం లేవు, మురుగు నీటి కాలువలు లేవు. గుడివుంది, ప్రహరీ గోడ లేదు ఆసుపత్రిలేదు. బండెల దొడ్డిమాత్రం వుంది.

ఎమ్. చాన్‌భాషా, యువకేతన్
యువజన సంఘం కార్యదర్శి,
మంగళంపేట (పో,) చంద్రగిరి తా.
చిత్తూరు జిల్లా.

7 సం॥ లకు ఒక సాగు

మా ఊరి చెరువు 7 సంవత్సరాలకు ఒకసారి నిండుతుంది. వెయ్యి ఎకరాల భూమి అప్పుడే సాగు అవుతుంది. మిగిలిన ఆరు సంవత్సరాలూ బీడుగా వుంటుంది.

కె. శరత్‌బాబు, కేరళ్ పి. సుశీలమ్మ,
వాయల్‌పాడు, చిత్తూరు జిల్లా.

షెలర్ లేదు

మాది మేజర్‌పంచాయతి తాలూకా ముఖ్యపట్టణం. జనాభా 14వేలు. బస్‌స్టాండ్‌లో మాత్రం షెల్టరు లేదు. స్త్రీలకి ఇబ్బందిగా వుంది.

కె. ఝాన్సీరాణి, ఆర్. పబ్లిక్‌స్కూలువద్ద,
అవనిగడ్డ, వె. జి.

టెలిఫోన్ లేదు

పదినేల జనాభాగల మా ఊరికి టెలిఫోనులేదు. 30మైళ్ల దూరంలో వున్న పాదలకూరుకు వెళ్లాలి. మా ఊరికి అధికారులు టెలిఫోను వేయాలి.

ఎనమంచి రమురాము, (కలువాయ పో.)
జనమంచి సుబ్రహ్మణ్యంగారి కుమారుడు,
ఆత్మకూరు తా. నెల్లూరు జి.

నవుడూరి కోరత

ఎన్నో గ్రామాలకి కేంద్రమయిన నవుడూరులో ఐస్సు షెల్టరులేక వర్షాకాలంలో కష్టంగా ఉంది.

పి. వి. సత్యనారాయణ నవుడూరుజంక్షన్,
ఓ. కృష్ణారావు, భీమవరం తా. (వ. గోదా)



బంటనగరాల ఆంధ్ర, తెలంగాణా విద్యార్థి నాయకులు కలిసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రిలే నిరాహారదీక్ష జరిపిన దృశ్యం ఈ నిరాహార దీక్షకు పార్లమెంటు సభ్యుడు శ్రీ మల్లికార్జున్ నాయకత్వం వహించారు.

పంచమ సర్గ

తంత్రీస్వనాః కర్ణసుఖాః ప్రవృత్తాః
స్వనంతి నార్యః పతిభి స్సువృత్తాః
నక్షత్రచిత్రాసి తథా ప్రవృత్తా
విహర్తుమత్యద్భుత రౌద్రవృత్తాః 9

ఆ సమయములో వీణా నాదాలు వీనుల విందుగా వినవస్తున్నాయి. పతివ్రతలైన రాక్షసభామలు తమ పతులతో హాయిగా నిద్రిస్తున్నారు. నిశాచరులు భయంకరంగా విహరిస్తున్నారు. స్త్రీ పర్వతగల కాంతలు ఏజాతిలో నైనా వుంటారు. రాత్రులందు తిరిగడమే పనిగా కొందరు రాక్షసులుంటారు. ఆ తిరగడంలో ఆశ్చర్యకరములైనవీ, భయంకరములైనవీ పనులుచేస్తూ వుంటారు.)

మత్తప్రమత్తాని సమాకులాని
రథాశ్వభద్రాసన సంకులాని
వీరశ్రియా చాపి సమాకులాని
దదర్శ ధీమాన్ స కపిః కులాని 10

హనుమంతుడప్పుడు అయాభవనాలు చూస్తూ మెల్ల మెల్లగా వెళ్తున్నాడు. ఆ యా భవనాలు ధనమదులై, తప్పతాగి మైమరచిన రాక్షసులతో కిటకిట లాడుతున్నాయి. రథాలతో, గుర్రాలతో, సువర్ణ సీతాలతో కలకలలాడుతున్నాయి. వీర లక్ష్మి విహరిస్తున్నట్టున్నాయి కొన్ని మేడలు.

పరస్పరాం చాధికమాక్షిపంతి
భుజాంశ్చ పీనాన్యధికం క్షిపంతి
మత్తప్రలాపాన్యధికం క్షిపంతి
మత్తా నిచాన్యోన్య మధిక్షిపంతి 11

కొందరు రాక్షసులు మత్తుగా తాగి ఒకరితో ఒకరు వాదించుకుంటున్నారు. కందలు తిరిగిన భుజాలతో పరస్పరం కొట్టుకుంటున్నారు. కొందరు మత్తెక్కి పిచ్చి పిచ్చిగా నోటికి వచ్చినట్టు పేలుతున్నారు. ఏ కారణం లేకుండా అన్యోన్యం తిట్టుకుంటున్నారు. (కోతి కథలా వున్నది రాక్షసుల ప్రవర్తన. అసలే కోతి. కల్లుతాగింది. మత్తెక్కింది. తేలుకుట్టింది. పిశాచం పట్టింది. ఇక దానివికారం చెప్పాలా? అని సంస్కృతవద్యం ఒకటి ప్రసిద్ధంగా వున్నది. ఈ రాక్షస చేష్టలవర్ణన చదివితే అది స్ఫురణకి వస్తుంది. పాఠకుల వినోదార్థం ఆ పద్యం ఉదాహరిస్తున్నాను!

'కపి రపిచ కాపిశాయనమదమత్తః
వృశ్చికేన సందష్టః అపి చ పిశాచగ్రస్తః కిం బ్రూమో వైకృతం తస్య'—)

రక్షాంసి వక్షాంసి చ విక్షిపంతి గాత్రాణి కాంతాసు చ విక్షిపంతి
రూపాణి చిత్రాణి చ విక్షిపంతి
దృఢాని చాపాని చ విక్షిపంతి 12

కొందరు రక్కసులు గుండెలమీద బాదుకుంటున్నారు. కొందరు మత్తెక్కి ఒళ్లుతెలియక పక్కనున్న భార్యలమీద కాళ్లూ, చేతులూ పడేస్తున్నారు కాస్త తెలివిగావున్న రాక్షసులు స్త్రీల వినోదార్థం చిత్రవిచిత్రములైన రూపాలు ధరిస్తున్నారు. కొందరు బలిష్ఠములైన ధనుస్సులు ఎగరవేస్తూ తిరుగుతున్నారు. ఆలాటి రాక్షసుడు మన చూస్తూ హనుమంతుడు వెళ్తున్నాడు.

[సశేషం]

శ్రీమద్రామాయణము
సుందరకాండ
శ్రీయామిజాల పద్మనాభ స్వామి

దినఫలాలు

బి3-2-1973 మంగళవారం
శక సం. 1894 మాఘమాసం 24

నూతన వ్యవహారాలకు

ఫిబ్రవరి 13 మంగళవారం—తిథి మంచిది. మధ్యాహ్నం 12—30 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు.

14 బుధవారం—రాత్రి గం. 9.34 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం. 10—53 వరకు నక్షత్రం మం

కాకినాడలో భారీయెత్తున సామూహిక నిరాహార దీక్షలు సంపూర్ణ బంద్ నిర్వహణ

కాకినాడ, ఫిబ్రవరి 12: కాకినాడలో ఈ నెల 10వ తేదీన సామూహిక నిరాహారదీక్ష, పూర్తి బంద్ జయప్రదంగా జరిగాయి. జిల్లా అంతటా వేలాది ప్రజలు సామూహిక నిరాహారదీక్షలు జరిపారు.

ఆ రోజు సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ప్రజ్వరిల్లిన ఉరేగింపు జరిగింది. ఉరేగింపులో విద్యార్థులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఎన్. జి. వోలు, గెజిటెడ్ ఆఫీసర్లు, వ్యాపారస్థులు, వివిధవర్గాలప్రజలు విరివిగా పాల్గొన్నారు. ఉరేగింపు జైఆంధ్ర నినాదాలతో ప్రధాన వీధుల గూండా సాగిపోయింది.

సాయంత్రం టవున్‌హాలులో ప్రజ్వరిల్లిన బహిరంగసభ జరిగింది. సభకు శాసన సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు అధ్యక్షత వహించారు. కేంద్ర నాయకులలో చర్చలకై, సంయుక్త కార్యాచరణసమితినుండి, శ్రీ బి. వి. సుబ్బారెడ్డినుండి గాని ఆదికారం పొందకుండా ఢిల్లీకివెళ్లిన ముగ్గురు కాంగ్రెసు నాయకులను శ్రీ రావు తీవ్రంగా విమర్శించారు.

మాజీమంత్రుల చర్యకు శ్రీ బి. వి. వ్యతిరేకత ?

శ్రీ పంతం పద్మనాభం (ఎం. ఎల్. ఎ.) ప్రసంగిస్తూ, తాము కర్నూలులో శ్రీ బి.వి.సుబ్బారెడ్డిని కలుసుకున్నామని శ్రీ బసిరెడ్డి తదితరులు ఢిల్లీ వెళ్లటం ఆయనకు యిష్టం లేదనీ, ఢిల్లీ వెళ్లినవారు ఆంధ్రోద్యమానికి చెరువు చేస్తున్నారనీ విమర్శించారు.

సభలో శ్రీయుతులు కె. రామకృష్ణ, మార్గా అప్పయ్యశాస్త్రి, బాలకోటేశ్వరరావు, ఎన్. ఇ. రాజులు ప్రభృతులు ప్రసంగించారు.

21 రోజుల నిరాహారదీక్ష

పోలీసు లాటీచార్జీలకు, సి. ఆర్. పి. అక్రమాలకు నిరసనగాను ప్రత్యేకాంధ్ర పోరాటానికాను జనవరి 26నుండి నామఏరంలో శ్రీ గడ్డం సన్యాసిరావు 21 రోజుల నిరాహారదీక్ష ప్రారంభించారని తెలుస్తున్నది. (స్వ.వి)

— — ०:०— —

సైన్యం వినియోగం పై శ్రీనివాసులురెడ్డి విమర్శ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఫిబ్రవరి 12 : దేశరక్షణకు వినియోగ పడవలసిన సైనిక సిబ్బందిని శాంతి భద్రతల పరిరక్షణకు ఉపయోగించడం నాగరిక ప్రజాస్వామ్యంలో మంచి సూచన కాదని శాసన సభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి మొన్న రాత్రి కొండారెడ్డి బురుజు సమీపాన జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు. శాసన మండలి సభ్యుడు, పట్టణ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ మాదాన్న సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రలో సాగుతున్న ఆందోళన విశ్వరూపం ధరించకుండా చూడవలసిందని శ్రీ శ్రీనివాసులురెడ్డి కేంద్రాన్ని హెచ్చరించారు. ఆంధ్రలో ఈ నాడు సాగుతున్న ఆందోళన ప్రపంచ చరిత్రలో అద్వితీయమైనదని, మహిళలు విమానాలను దిగనివ్వకపోవడం అపూర్వమైన విషయమని ఆయన పేర్కొన్నారు. వెంటనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయకపోతే దక్షిణాది రాష్ట్రాలన్నీ ఒక సమాఖ్యగా ఏర్పడి కేంద్రాన్ని ఎదిరించగలవని అప్పుడవి మిగతా దేశం నుంచి విడిపోగలవని ఆయన హెచ్చరించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి ప్రసంగిస్తూ, ఆంధ్రోద్యమానికి పనికరమైన ప్రకటనలు యివ్వవద్దని నాయకులకు విజ్ఞప్తి చేశారు.

శాసన సభ్యుడు శ్రీ బొజ్జా వెంకటరెడ్డి రాష్ట్ర ఎన్. జి. వో.ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ బి. రాజారెడ్డి, న్యాయవాది శ్రీ బి. ఆర్. బుడ్డకి ప్రసంగించారు. శ్రీ సత్యనారాయణ ఆందోళన గురించి పద్యాలు చదివారు. కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ కె. వి. చంపతిరావు వందన సమర్పణ చేశారు.

———०:०———

గుడివాడలో విద్యార్థి నాయకుడు లక్ష్మీ ప్రసాద్ అరెస్టు

గుడివాడ, ఫిబ్రవరి 1:2 ఈ రోజు తెల్లవారి 2 గంటలకు విద్యార్థి నాయకుడైన శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ని పోలీసులు అంతరంగిక భద్రతా చట్టంక్రింద అరెస్టుచేశారు. ఇతనిని హైదరాబాద్‌లోని ముషీరాబాదు జైలుకు పంపినట్లు తెలుస్తోంది.

మొన్న 6 వ తేదీ రాత్రి కైకలూరు తాలూకా పెదగొన్నూరులో శ్రీ బొప్పన రామలింగేశ్వరరావు, శ్రీమతి కాజ శేషరత్నం గార్లకు చెందిన 150 ఎకరాలకు చెందిన గడ్డి వాములకు కొందరు నిప్పుపెట్టారు. అగ్నిమాపక దళాలు వెళ్లి మంటలనుఆర్పివేశారు. రెండురోజులు దాటాగడ్డి వాములు మండుతూనే ఉన్నాయి. సుమారు 40 వేల రూపాయలు నష్టం ఉండుటుందని అంచనా. పెదగొన్నూరు ముదునూరిపల్లి శాసన సభ్యుడైన శ్రీ కాజరావు నాథం స్వగ్రామం.

కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి పర్వతనేని వెంకటేశ్వరరావు ఒక ప్రకటన చేస్తూ ఆంధ్రరాష్ట్ర ఉద్యమ నాయకులు శ్రీ ఎన్. వీరాచారి తుమ్మల చౌదరి అరెస్టులను ఖండించారు. (స్వ.వి.)

పచారీ వర్తకులకు ఆంధ్ర ప్రజాసంఘం హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 12 : ఆంధ్ర ప్రజాసంఘ కార్యకర్తలు పచారీ వర్తకులకు ఈ క్రిందివిధంగా విజ్ఞప్తి చేస్తున్నారు:

"ఉద్యమానికి వెన్నెముకలాంటి వారైన ఎన్. జి. ఒ. లు తదితర ఉద్యోగులు గత రెండున్నర మాసాలుగా జీతాలు లేక అనేక యిబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. అలాగే మధ్యతరగతి కుటుంబీకులు, రోజు కూలీపైన ఆధారపడే పేదవర్గాలుకూడా అన్ని బాధలు సహిస్తూ ప్రత్యేకాంధ్ర రాష్ట్ర మొక్కటే ధ్యేయంగా కాలం గడుపుతున్న తరుణంలో ఈ రోజునరకూరా పీరంతా సానుభూతిని తెలియజేసి యిప్పుడు ఉద్యమాన్ని అవకాశంగా తీసుకుని నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతున్నారు. ఇది దారుణ విషయం. ముఖ్యంగా రవాణా సౌకర్యములు అగిపోయిన తరుణంలో కిరసనాయిలు, తదితర వస్తువులను విపరీతంగా పెంచుతున్నారు. కాబట్టి వర్తకులందరూ ముఖ్యంగా విజయవాడలోని వారు– ధరలను అరికట్టి ప్రజల సానుభూతిని పొందకపోయినచో విపరీత పరిణామాలకు గురి కాగలరని హెచ్చరిస్తున్నాం.

ఉద్యమంవల్ల నలిగిపోతున్న నన్నకారు ప్రజలతో సహకరించి అందరితోపాటు కష్టనష్టాలలో భాగస్వాములు కాగలరని ఆశిస్తున్నాము.

— — ०:०— — —

శ్రీ బి. వి. వైఖరి : కొమరగిరి విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 12: మాత్రప్రాయంగా ప్రత్యేక రాష్ట్ర ప్రాప్తిపదికను కేంద్రం అంగీకరించకముందే, ఇందిరాగాంధి పిలుపునందుకొని శ్రీ సుబ్బారెడ్డి ఢిల్లీకి వెళ్లడానికి నిర్ణయించుకోవడం శోచనీయమని ఆంధ్రకేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ కె. కృష్ణమోహన్ వ్యాఖ్యానించారు.

డిటెన్యూలను విడుదల చేయాలి, సి. ఆర్. పి.ని సైన్యాన్ని ఉపసంహరించాలనీ, కాల్పులపై న్యాయవారిచారణ జరిపించాలనీ, ఉద్యోగుల మీద బర్తరఫ్‌లు, సస్పెన్షన్లు రద్దు చేయాలనీ కాంగ్రెసువారు ఆదినుంచి చెబుతున్నారు. ఈకనీస కోర్కెలలో ఒక్కదానికైనా కేంద్రం అంగీకరించక మునుపే, ఢిల్లీకిమంతనాల కోసం పరుగులెత్త పూనడం మరింత ఆశ్చర్యంగా ఉన్నది. పిలిచినదే తడవుగా పరుగులెత్తడానికి ఈ ఉద్యమం ఒక్క కాంగ్రెసువారి స్వవిషయమేమికాదు.

"ఆంధ్రకాంగ్రెసువారి ఈ అవిశ్రాంతవైఖరి వల్ల ఆసలు ఉద్యమ నాయకుల పట్లనే ప్రజలలో అనుమానాలు రేకెత్తే ప్రమాదంఉన్నది. అది నుండి ఉద్యమాన్ని నిర్వహిస్తున్న వివిధ వర్గాల నాయకులెవ్వరూ కేంద్ర నాయకుల ఈ కుట్రకులోనుకారని ప్రజానీకానికి హామీ యిస్తున్నాం" అని కూడా ఆయన అన్నారు.



విజయవాడలో 10 వ తేదీన ఫిలించేంబర్ ఆధ్వర్యాన డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు ప్రత్యేకాంధ్రకోసం జరిసిన ఊరేగింపు.

లక్ష్యం సాధించేవరకు ఉద్యమం: గుంటూరుజిల్లా విద్యార్థుల దీక్ష

గుంటూరు, ఫిబ్రవరి 12 : గుంటూరు జిల్లా విద్యార్థి కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ ఆర్. వీరాంజనేయరెడ్డి పిలుపు మేరకు తెనాలిలో జరిగిన మహాసభకు గుంటూరు జిల్లాలోని దాదాపు 25 కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థి ప్రతినిధులు 60 మంది హాజరు అయ్యారు. మృత వీరులకు సంతాప సూచకంగా 1 నిముషము మౌనం పాటించారు. కన్వీనర్ శ్రీ ఆర్. వీరాంజనేయరెడ్డి సభను ప్రారంభిస్తూ విద్యార్థి నాయకులను అరెస్టు చేయడంద్వారా ప్రభుత్వము ఈ ఉద్యమాన్ని అణచలేదని వక్కాణించారు. శాంతియుతవాతావరణంలో ఉద్యమాన్ని కొనసాగించాలని విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

తరువాత పలువురు విద్యార్థి నాయకులు వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. తెనాలి విద్యార్థి నాయకురాలు కుమారి యు. వరలక్ష్మి మాట్లాడుతూ, శ్రీమతి గాంధి శాంతి వచనాలను, మొనలికన్నీరును నిశితంగా ఖండించారు. రేపల్లె తాలూకా విద్యార్థి కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ, ఉద్యమాన్నితీవ్రతరం చేయాలన్నారు. నరసరావుపేట విద్యార్థి నాయకులు జి.యస్. సీతారామయ్య మాట్లాడుతూ, శాంతియుతవర్తనలో నాక ఉద్యమాన్ని హింసా పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. గుంటూరు నగర్ విద్యార్థి నాయకులు శ్రీ కె. బ్రహ్మం మాట్లాడుతూ, లక్ష్యం సిద్ధించేవరకు విద్యార్థులు విశ్రమించరాదని విజ్ఞప్తిచేశారు. వినుకొండ విద్యార్థి కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రజలుఎప్పటికప్పుడు అప్రమత్తులై ఉండాలని హెచ్చరించారు.

వివిధ తాలూకాల కన్వీనర్స్‌గా ఈ క్రింది వారు ఎన్నికయ్యారు:

నరసరావుపేట తాలూకా: శ్రీయస్.పాపారావు
వినుకొండ తాలూకా: శ్రీ జి. మురళీకృష్ణ
సత్తెనపల్లి తాలూకా: శ్రీ యస్. సుభాని,
మాచెర్ల తాలూకా: శ్రీ అచ్చిరెడ్డి,
రేపల్లె తాలూకా: శ్రీ కృష్ణారావు,
బాపట్ల తాలూకా: శ్రీపిహెచ్.ప్రభాకరరావు,
తెనాలి తాలూకా: శ్రీ డి. చంద్రమవులి.

విద్యార్థిని కన్వీనర్‌గా తెనాలినుండి కుమారి యు. వరలక్ష్మి, బాపట్లనుండి కుమారి వెంచులక్ష్మి ఎన్నికయ్యారు.

గుంటూరులో ఉరేగింపు

తరువాత సదస్సును ముగిస్తూ శ్రీ పి. వెంకటేశ్వర్లు విద్యార్థులను నూతన ఉత్సాహంతో ఉద్యమంలో పాల్గొని లక్ష్యాన్ని సాధించాలని విజ్ఞప్తి చేశారు. చివరిగా శ్రీఆర్. వీరాంజనేయరెడ్డి ఈనెల 18 వ తేదిన గుంటూరులో జరగబోవు విద్యార్థి, ఉపాధ్యాయుల పూరేగింపులో జిల్లాలోని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ఉరేగింపును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు. ప్రభుత్వము ఒక్కొక్క వాయుకులను చర్చలకు ఆహ్వానిస్తూ, మరొక్కవక్క విద్యార్థి నాయకులైన శ్రీ వెంకయ్యనాయుడు, శ్రీ అగస్టీన్, శ్రీ హరిబాబు తదితరులను అరెస్టు చేయడాన్ని ఈ సదస్సు తీవ్రంగా ఖండిస్తున్నది. గత 3 నెలలుకా ఆంధ్రలో ప్రజా ఉద్యమం జరుగుతున్నా కొత్త రఘురామయ్య తన స్వార్థమైన స్థితితో కేంద్ర ప్రభుత్వముతో చేతులు కలిపి ఉద్యమాన్ని నెన్నుపోటు పొడిచినందుకు ఈ సదస్సు గర్హిస్తున్నది. (స్వ. వి.)

ఉద్యమంలో చేరనివారికి విశ్వనాథం, లచ్చన్న హెచ్చరిక

శ్రీకాకుళం, ఫిబ్రవరి 12 : స్త్రీ సమాజం, మహిళామండలి, స్త్రీ సంస్థ సంఘం ఆధ్వర్యాన ఈ నెల 10 వ తేదీన బొక్కడ టవున్‌హాలులో సామూహిక నిరాహార దీక్ష జరిగింది. దాదాపు 3 వందలమంది మహిళలు ఇందులో పాల్గొన్నారు.

విద్యార్థుల నిరాహారదీక్షా శిబిరంలో 50 మంది విద్యార్థులు, 10 సంస్థలవారు పాల్గొన్నారు.

కేంద్ర కార్యాచరణసమితి విజ్ఞప్తి సదస్సు రించి టవున్ హాలువద్ద జరిగిన సంయుక్త ప్రార్థనలో దాదాపు 10 వేలమంది పాల్గొన్నారు.

ప్రార్థనాసభకు అధ్యక్షతవహించిన శ్రీ జి. వి. లక్ష్మణరావు (పట్టణ కార్యాచరణసంఘం) ప్రసంగిస్తూ విద్యార్థులు ప్రారంభించిన ప్రత్యేక రాష్ట్రోద్యమంలో ఎన్. జి. వో. లు న్యాయవాదులు, డాక్టర్లు రాజకీయ పక్షాలవారు చేరారని పేర్కొన్నారు. ఆ తర్వాత సమైక్యవాదులు తమ సమైక్య శిబిరాన్ని పడగొట్టి ఉద్యమంలో చేరారని ఆయన తెలిపారు.

విద్యార్థి నాయకుడు శ్రీ ఎం. భీమారావు ప్రసంగిస్తూ, విద్యాసంవత్సరం వృథా అయిపోయినా విద్యార్థులు సాగిస్తున్న ప్రత్యేక రాష్ట్రోద్యమం ఆగబోదని స్పష్టంచేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ, హైదరాబాదులో వున్న ప్రభుత్వం జారీచేసే ఉత్తర్వులను గెజిటెడ్ ఆఫీసర్లతో సహా ఎవ్వరూ పాటించరాదని, మూడు కోట్ల ఆంధ్రులు హృదయ పూర్వక సమైక్య అభిష్టాన్నమనుసరించి ఆంధ్ర రాష్ట్రం ఈవరకే ఏర్పడి పోయిందని ఉద్ఘాటించారు. హింసాయుతచర్యలు ప్రభుత్వ యంత్రాంగం వల్లనే జరిగినవని ఆయన పేర్కొన్నారు. కొందరు గెజిటెడ్ ఆఫీసర్లు ఉద్యమంలో చేరకపోవడం గురించి ప్రస్తావిస్తూ, వారింకా భయపడుతూనే వున్నట్లయితే హైదరాబాద్ ప్రభుత్వం ఇచ్చే ఉత్తర్వులను ఒక పెట్టెలోపెట్టి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేవరకు ఆ పెట్టెను తెరవరాదని ఆయన అన్నారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటు అనే ఒకే ఒక సూత్రాన్ని ప్రకటించవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కోరగా ఆమె పంచసూత్రాలు ప్రకటించిందని కీర్తిశేషులయిన నెహ్రూ ప్రకటించిన పంచశీల గతే ఈ పంచసూత్రాలకు పట్టిందని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

తెలంగాణా డబ్బు 30 కోట్ల రూపాయలను ఆంధ్ర ప్రాంతంలో ఖర్చుపెట్టినట్లు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అంగీకరించారుగానీ, ఆంధ్రప్రాంతం డబ్బునే తెలంగాణాలో ఖర్చుపెట్టడం జరిగిందని, తెలంగాణా నాయకులకు తెలుసునని శ్రీ విశ్వనాథం అన్నారు.

శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ, శ్రీకాకుళంలో నిరంతరాయంగా 15 రోజులపాటు కర్ఫ్యూ విధించటం నిబంధనలకు విరుద్ధమైన విషయమని, పోలీసులు దీనిగూడ సంతకం పెట్టమంటే కలెక్టర్ దానిపై సంతకం పెట్టారని అన్నారు. ఉద్యమంలో చేరే అధికారులకు ఆంధ్ర రాష్ట్రంలో భవిష్యత్తు వుంటుందని, చేరనివారి చిరునామాలు గూడా గల్లంతయిపోతాయని ఆయన హెచ్చరించారు. శాంతియుతంగా ఆందోళన సాగించాలని ఆయన కోరారు. (స్వ. వి.)

——०:०——

విస్సన్నపేటలో కాగడాల ఊరేగింపు

విస్సన్నపేట, ఫిబ్రవరి 12:విస్సన్నపేటలో 6 వ తేదీ సాయంకాలము రెండు వేల మందితో కాగడాలపూరేగింపు జరిగినది. శ్రీనెక్కడుపుశోభనాద్రిఅధ్యక్షతన జహీరంగసభ జరిగినది. సభలో శ్రీ గొల్లపూడి శేషయ్య, శ్రీ పనుపులేటి సత్యం, శ్రీ కె. గోపాలరావు ప్రస్తుత పరిస్థితిని గురించి ప్రసంగించారు.

ప్రభుత్వము సోడా పిలెండర్లను స్వాధీనం చేసుకున్నంత మాత్రాన యీ ఉద్యమము యింతటితో ఆగదని ఇది ప్రజా ఉద్యమం అని శ్రీ గోపాలరావు అన్నారు.

విస్సన్నపేట "ఆంధ్రసేన" అధ్యక్షుడుగా శ్రీ నెక్కడపు శోభనాద్రి, కార్యదర్శిగా శ్రీ జి. గోవిందరావు, కోశాధికారిగా శ్రీ చలసాని హనుమంతరావు, అర్గనైజరుగా శ్రీ చలసాని సాంబశివరావు నియమితులయారు.

కర్నూలులో ఉద్రిక్తతకు దారితీసిన అరెస్టు

కర్నూలు, ఫిబ్రవరి 12: ప్రత్యేకాంధ్ర వాది అయిన రాధాకృష్ణమూర్తి అనే న్యాయవాది గుమాస్తా నిన్న బస్సుస్టాండు సమీపంలో పోటూరు శకుంతల సంబరు ప్లేటులపై వున్న "A" అంగ్ల అక్షరానికి తారు పూశాడు. ఒక పోలీసు శకలానికి కూడా అదేవిధంగా చేయబూనికి ప్రయత్నించగా పోలీసులు అతనిని అరెస్టుచేసి తీసుకొని వెళ్లారు. పక్కనే నిరాహార దీక్ష శిబిరంలో వున్నవారు ఈ సంఘటన చూసి ఉద్రిక్తులై రాధాకృష్ణమూర్తిని విడుదల చేయాలని పట్టుబట్టారు. అది జరగక పోవడంతో వారంతా పోలీసు కంట్రోలు రూముకు వెళ్లారు. పరిస్థితి ఉద్రిక్తంగా తయారవడంతో పోలీసులు రాధాకృష్ణమూర్తిని విడుదల చేశారు.

ఢిల్లీలో ఆవరణ నిరాహార దీక్ష

ప్రభుత్వ ఆదర్శపాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న శ్రీ కె. పళయ్య న్యూఢిల్లీ వెళ్లి ఫిబ్రవరి 19 నుంచి పార్లమెంటు భవనం ముందు ఆమరణ నిరాహార దీక్ష జరుపదలచుకున్నారు. ప్రత్యేకాంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తున్నందుకు నిరసనగా ఆయన ఈ దీక్ష చేయదలిచారు. లోక్‌సభ సమావేశాలు ప్రారంభం కాకముందే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటును ప్రకటించవలసిందిగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. (స్వ.వి.)

తణుకులో 100 రోజులుగా నిరాహారదీక్షలు

తణుకు, ఫిబ్రవరి 12: తణుకు పట్టణంలో విద్యార్థుల రిలే నిరాహారదీక్షా శిబిరం ప్రారంభించి 100 రోజులు దాటాయి. 100వ రోజున శిబిరానికి జెండాలు, జైఆంధ్ర పతాకాలు జెండా తోరణాలతో అలంకరించారు.

ఈ నెల 8వ తేదీ రాత్రి శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరి (మాజీ శాసనమండలి సభ్యులు) అధ్యక్షతన తణుకు హరిజనపేటలో "ప్రత్యేకాంధ్ర" హరంగసభ తణుకు కార్యాచరణ సమితి ఆధ్వర్యమున జరిగినది. ప్రత్యేకాంధ్రయే మన ధ్యేయమని శ్రీయుతులు నిడదవోలు మృత్యుంజయరావు, మందరపు కామేశ్వరరావు, రివల్లికన్ పార్టీ తరపున శ్రీ గంటా అరుణకుమార్ గారలు ప్రసంగించారు. ఎస్. వి. ఎస్. అరుణకుమార్ వందన సమర్పణ చేశారు.

ఉద్యోగుల బహిరంగసభ

తణుకు, ఫిబ్రవరి 12: ఈ నెల 8వ తేదీ సాయంకాలం 4 గంటలకు నరేంద్ర చిత్ర మందిర్‌లో ప్రభుత్వ డాక్టర్ శ్రీ జేడీశ్వరరావు అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. సభలో ప్రత్యేకాంధ్రోద్యమం శాంతియుతంగా జరగాలని, విధ్వంసక చర్యలకు యెవ్వరూ పాల్పడరాదని, దానివల్ల విప్పగొడవమని 10వ తేదీన జరిగే సామూహిక నిరాహారదీక్షలో కనీసం 20 వేలమందైనా పాల్గొని దీక్షను జయప్రదం చెయ్యాలని, ధ్యేయం సిద్ధించేవరకు శాంతియుతంగా పోరాటం జరపాలని శ్రీయుతులు నిడదవోలు మృత్యుంజయరావు, వి. వి. ఎస్. శర్మ, వారణాసి విశ్వేశ్వరరావు, సత్తిరాజు సోమేశ్వరరావు గారలు ప్రసంగించారు. ఉద్యోగుల నాయకుడు శ్రీ సత్తిరాజు సోమేశ్వరరావు జమా ఖర్చులను వివరించారు. శ్రీ వారణాసి విశ్వేశ్వరరావు రు. 2800ల చెక్కు ఆంధ్రా మగర్సు ఉద్యోగులు 1 రోజు వేతనం ఎన్. జి. వో. లకు విరాళంగా యిచ్చినది. లోగడ యిచ్చిన రూ. 2000 గాక అనగా దానితో షుగర్సు ఉద్యోగులు రు. 4800 లు యిచ్చినట్లు కాగలదు. శ్రీ అక్కమాంబ చెక్కు పైల్సు ఉద్యోగులు సుమారు రు 500లు, శ్రీ సత్యనారాయణ స్పిన్నింగు మిల్సు ఉద్యోగులు రు. 160 లు, జయలక్ష్మి మరియు జయా ఇండస్ట్రీస్ ఉద్యోగులు రు. 450 లు విరాళాలు ఎన్.జి.వో.లకు యిచ్చారు.

శ్రీ సత్తిరాజు సోమేశ్వరరావు హాలు యిచ్చి తోడ్పడిన చిత్రమందిర్ యజమాని శ్రీ యలవర్తి నారాయణరావుగార్ని అభినందించారు. విరాళాలిచ్చి తోడ్పడిన ఫ్యాక్టరీల ఉద్యోగులకు కృతజ్ఞత చెప్పారు.

ఉండ్రాజవరంలో

తణుకు, ఫిబ్రవరి 12 : ఈనెల 7వ తేదీ రాత్రి 8 గంటలకు ఉండ్రాజవరంలో శాసనసభ్యుడు శ్రీ గన్నమని సత్యనారాయణమూర్తి అధ్యక్షతను ప్రత్యేకాంధ్ర మహాసభ జరిగినది. సభలో వేలాది ప్రజలు పాల్గొన్నారు. సభలో ప్రత్యేకాంధ్ర ఉద్యమంయొక్క పూర్వాపరాలను గురించి వివులంగా శ్రీయుతులు సిహెచ్. కె. విశ్వేశ్వరావు, చిట్టూరి శ్రీరాములు, వి. వి. యస్. శర్మ, సత్తిరాజు సోమేశ్వరరావుగారలు ప్రసంగించారు. బాలవిద్యార్థిని చిరంజీవి రత్నకుమారి కూడా ప్రసంగించినది. (స్వ.వి)

ఆంధ్రాబ్యాంకువద్ద స్త్రీల పికెటింగు

తణుకు, ఫిబ్రవరి 12 : మొన్నటోజున 20 మంది స్త్రీలు పట్టణ ఆంధ్రాబ్యాంకు వద్ద పని చెయ్య నేయకుండా పికెటింగు చేశారు. రాష్ట్రంలో విగితా బ్యాంకులు వారాంతాలకి 3 రోజులు పనిచేయుచున్నవి. ఆంధ్రాబ్యాంకు చెయిర్మన్ శ్రీ గోపాలరావుగారు ఉద్యోగులకు లోన్సుయివ్వ వద్దన్నారనే కారణంవల్ల ప్రత్యేకంగా ఆంధ్రాబ్యాంకు వారానికి 3 రోజులు కూడా పనిచేయటానికి వీలులేకుండ చేయుటానికి పికెటింగ్ జరిగింది. (స్వ.వి)

— — — ०:०— — —

గుంటూరు బస్‌స్టాండ్ వద్ద పికెటింగ్

గుంటూరు, ఫిబ్రవరి 12: తాడికొండ ఆంధ్ర యువసేన మహిళలు స్థానిక బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. సీతారామయ్య ప్రభృతులను బస్‌స్టాండువద్ద పికెటింగు చేసినందుకు అరెస్టు చేశారు. ఆంధ్రసేన కార్యకర్తలు 6 గురిని అరండలుపేట తపాలా కార్యాలయము వద్ద పికెటింగు జరిపినందుకు అరెస్టు చేశారు.

7 న అరెస్టు అయిన ఎన్. జి. ఒ. నాయకులు శ్రీ జకరయ్య ప్రభృతులు మొన్న విడుదల అయినారు. (స్వ.వి)

——०:०——

ఇంజినీరింగ్, మెడికల్ పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులచే ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 12 : ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థుల అసోసియేషన్, మెడికల్ కాలేజి విద్యార్థుల అసోసియేషన్, పోస్టుగ్రాడ్యుయేట్స్ విద్యార్థుల అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నిన్న ఉదయం 9 గంటలకు బార్ అసోసియేషన్ ఆవరణనుండి పూరేగింపు బయలుదేరుతుందనీ, ఈ పూరేగింపులో, పట్టణంలోని అందరు ఇంజనీరింగ్, మెడికల్, పోస్టుగ్రాడ్యుయేట్స్ పాలిటెక్నిక్ విద్యార్థులందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామనీ, ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థుల సంఘంవారు తెలియచేశారు.

సుభాషిణీ ఆర్ పిక్చర్స్!

గత ఏడు "వింతదింపతులు" చిత్రాన్ని అందించిన సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ అధినేత శ్రీ హేమాంబరధరరావు తన కొత్త చిత్రాన్ని ఫిబ్రవరి 17 వ ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.

ఈ చిత్రానికి కథ, మాటలు, భమిడిపాటి రాధాకృష్ణ, దర్శకత్వం: టి.వి.రాజు సంగీతాన్ని శేఖర్–సింగ్ చాయాగ్రహణం: వి.ఎస్.కృష్ణ కళను సమకూర్చుతారు.

సినిమా

సుహృద్ర ప్రొడక్షన్సు నిర్వహిస్తారు.

నాయకీ, నాయకులుగా జమున, కృష్ణంరాజు, ప్రధానపాత్రధారులుగా సత్యనారాయణ అల్లు రామలింగయ్య నటించే యీ చిత్రానికి కె. హేమాంబరధరరావు దర్శకుడు. పూర్తి వివరాలు.

ఫిబ్రవరి 8 న బాబు ప్రారంభం

ఉదయ పిక్చర్స్ నిర్మించనున్న "బాబు" చిత్రం యొక్క [illegible] ఫిబ్రవరి 8: సికింద్రాబాద్ [illegible] ప్రారంభమవుతుంది. నిర్మాత [illegible] 15 [illegible] "బాబు" పాత్ర [illegible] తుంది. ఎటిస్ట్రాట్ వాగేశ్వరరావు నటించే యీ చిత్రానికి తాతినేనిరామారావు దర్శకుడు. ఎస్.ఎస్.ఆర్ నిర్మిస్తున్న యీ చిత్రం అన్నపూర్ణా ద్వారా విడుదలవుతుంది.

బృందావనంలో శోభన్–వాణిశ్రీ

సురేష్‌మూవీస్ నిర్మిస్తున్న "జీవనతరంగాలు" చిత్రం, ఒక్కపాట మినహా షూటింగు పూర్తయింది. ప్రముఖ నిర్మాత డి. రామానాయుడు యీ చిత్రంలో డి.ఎస్.పి. వేషాన్ని కట్టారు.

ఫిబ్రవరి 1, 2 తేదీలలో శోభన్, వాణిశ్రీ పాల్గొన్న డ్యూయెట్టును మైసూరు బృందావనంలో చిత్రీకరించడంతో షూటింగు అయినట్టే. అన్నారు నిర్మాత రామానాయుడు.

ప్రముఖ నవలా రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి వ్రాసిన యీ నవల ఆంధ్ర పాఠకులకు [illegible] ఎంతగానో పరిచయమయింది. ఈ చిత్రానికి పినిశెట్టి మాటలను, కృష్ణారావు కళను రాధాయులు సంగీతాన్ని నిర్వహించారు. ఈ చిత్రానికి ఎస్. రాంకటరత్నం చాయాగ్రహణ దర్శకుడు. తాతినేనిరామారావు ప్రతిభను తాటిచెప్పే చిత్రం "జీవన తరంగాలు". ముఖ్యపాత్రలను కృష్ణంరాజు, జమున, చంద్రమోహన్, సద్దాదాం, [illegible], శ్రీరంజని, లీలారాణి పోషించారు. యుగ విడుదల.

—శ్రీనివాస్

"మల్లమ్మ కథ" లో కృష్ణ శారద.

తలనొప్పా
బలీయమైన
మరియు విశ్వసనీయమైన
అనాసిన్
సత్వర నివారణ కల్గిస్తుంది
జలుబులు మరియు ఫ్లూల వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి కండరాలు నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పని చేస్తుంది.
అనాసిన్
భారతదేశపు
ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి
Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd.

డక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం 173

ఈ క్రింద వివరించిన పనులకు, డివిజనల్ సూపరింటెండెంటు / కర్నూలు / దక్షిణ రైల్వే గుంతకల్లు వారిచే సీలువేసిన టెండర్లు తేది 28—2—1973 నాడు సా. 3 గంటల వరకు అందుకొనబడి, అదేదినము. సా. 3—30 గంటలకు తెరువబడును.

వివరములు : ఈ క్రింద వివరించిన పెక్కములలో తేది 1—4—1973 నుండి 31—3—

ఒంగోలు సభలో కొమ్మారెడ్డి ప్రకటన

19 వ తేదీ లోగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కృషి

ఒంగోలు, ఫిబ్రవరి 12 : శ్రీ పి. వి. నరసింహారావు లాగా ఏతనంకాకుండా చూసుకో వలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధికి పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మా రెడ్డి సూర్యనారాయణ మొన్నటి శుక్రవారం ఎస్. జి. సోల కార్యాలయంలో జరిగిన సభలో విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రజలు నాలో పాలుపంచుకోవాలని ప్రాంతీయత్వ నినాదంతో మాదా లంధ్రులు పై చెయ్యిగా వుండి వున్నారని, అదే నినాదం లో పెట్టాలని నాగారా రిక్షా ఆనుభవించటం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమం ఆంధ్రులకు ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమని అన్నారు.

19వ తేదీలోగా ఆంధ్రరాష్ట్రంఏర్పడడానికి అన్ని విధాల కృషి చేస్తామని అన్నారు.

పొగాకు వ్యాపారానికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా వారికి అన్ని విధాల సహకరించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఇందిరా గాంధి తమకు ఇంటర్వ్యూ ఇవ్వని విషయం, తాము నిరాకరణలాగ భావించటం లేదని, తాము ప్రతి సంగళవారం శ్రీమతి గాంధితో సమావేశమవుతామని అందువలన ఇందిరా గాంధి ఉద్దేశపూర్వకంగా తిరస్కరించినట్లు తాము భావించటం లేదని అన్నారు

శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ ఉద్యమానికి యస్. జి. వో. లు నాయకత్వము వహించి గౌరవం తెచ్చారని, ఈ ఉద్యమాన్ని శాంతియుతంగా, దృఢ నిశ్చయంతో ఉధృతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. యస్. జి. ఒ. లు అన్నివిధాల తగు సహాయం చేయటానికి కృషి చేస్తానని హామీ యిచ్చారు.

సభకు (శీటి. అచ్చిబాబాయణ (కమ్యూనిస్టు కార్యాలయము సమీపం) అధ్యక్షత వహించారు.

శ్రీ సుండ్రపల్లి రామచంద్రరావు వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

ఆంధ్ర సంపూర్ణ సమితి ఆధ్వర్యంలో కొందమూరి సహకారసంఘ, బహిరంగ సభ జరిగింది. సభకు శ్రీ టి.వి.ఎస్. స్వామి అధ్యక్షత వహించారు. శ్రీయులు కొమ్మారెడ్డి సూర్యనారాయణ, వెనిగళ్ల, సత్యనారాయణ రావు ఎం.పి. తదితరులు పాల్గొనారు. సభికులు దాదాపు 5వేలమంది హాజరైనారు.

సామూహిక నిరాహార దీక్ష

ఆంధ్ర సంయుక్త కార్యాచరణ సమితి పిలుపునందుకొని ఒంగోలు బల్లా కలెక్టరు కార్యాలయము ముందు, మహిళా మండలి వారు సమ్మె చేయుచున్న వివిధ కార్యాలయం లకు సంబంధించిన ఉద్యోగులు, యువజన కార్యాచరణ సమితి ఆంధ్ర సంఘర్షణ సమితి లీడరు గుమాస్తాలు సామూహిక నిరాహార దీక్ష జరిపారు. దాదాపు 500 మంది ఇందులో పాల్గొన్నారు.

— — — o:o — — —

రక్తదానమునకు పాలకొల్లు యువకుల సంసిద్ధత

పాలకొల్లు, ఫిబ్రవరి 12 : ది ఆంధ్ర యూత్ కౌన్సిల్ ఆసోషియేషన్‌వారు మొన్న సమావేశమై ఈనెల్ల అరెష్టయిన ఆంధ్రోద్యమ రాయకులను తోందరగ విడుదలచేసి నందుకు తమ హర్షము వెలిబుచ్చుతూ పిగిలక నాయకులను కూడా వెంటనే విడుదల చేయవలెనని కోరారు.

ఆంధ్రోద్యమములో ప్రభుత్వ దమననీతికి గురై రక్తము కోల్పోయినవారికి ఈ ఆసోషియేషన్ సభ్యులు రక్తము దానము చేయుటకు సంసిద్ధంగా ఉన్నారని అందుచేత ఎవరైన ఈ విషయములో సంప్రదించదలచినచో ది ఆంధ్రయూత్ కౌన్సిల్ ఆసోసియేషన్ కార్యదర్శికి వ్రాయవచ్చునని తెలుపుతూ మరో తీర్మానంచేశారు.

— — — o — — —

కొండచరియపడి ఇరువురి మృతి

విజయవాడ, ఫిబ్రవరి 12 : ఏలూరు రోడ్డులో ప్రకాశనగర్ మొహిద్దీన్‌నగర్ ప్రాంతంలో ఒక 'పాక'బాగా తెల్లవారుజామున ఒక కొండచరియ విరిగిపడి తండ్రి కొడుకులు ఇరువురు దుర్మరణం పాలైనారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి రిక్షాడ్రైవర్ అని ఆతనిపేరు పాపారావు అని తెలిసింది. శ్రీ పాపారావు కుమారుడు 6 సం.ల వాడు. పేరు సత్యనారాయణ. మృతుని భార్య యిద్దరిని అమ్మకుంటువుంటుంది. ఆమెపుడయంతో గంటలకు లేచి పాక వెలుపలకు వచ్చి పప్పు రుబ్బుకుంటుండగా ఈ దుర్ఘటన జరిగిందని తెలిసింది.

రాష్ట్ర సాధనకు మహిళల కృషి

వేమూరు బహిరంగ సభలో విజ్ఞప్తి

వెమూరు, ఫిబ్రవరి 12: తెలంగాణాలా వేమూరులో మహిళా సంఘము, (నిజాంవిరుద్ధ ఆంధ్రులకు అధ్యక్షతలో మొన్న సభలు జరిగినవి. సభకు దుగ్గిరాల సుందరి రుక్మాన్ వారి అధ్యక్షత వహించారు. శ్రీయుత సమిత్ర నాయకులకు స్వాగతం చెప్పారు.

సభలో శ్రీమతి గజ్జి కృష్ణకుమారి, డాక్టరు వారిరెడ్డి కమ్మాలీలాలు, కుమారి టి. కామేశ్వరి, కుమారి అల్లూరి కుమారి, దళిత సంఘాల్లో పనిచేసే మహిళలు రాష్ట్ర సాధనకు కిటోరిజ్జితో పనిచేయాలని ఉద్బోధించారు.

శాసనసభ్యులు శ్రీ యిద్దపాటి వెంకట్రావు సి. ఆర్. పి. బురాణాలను వివరించి వారిని వెంటనే ఉపసంహరించి రాష్ట్రంలో శాంతి నెలకొనుటకు కేంద్ర ప్రభుత్వం లోన్నపరచలెనని అన్నారు.

శాసనమండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య ప్రసంగిస్తూ ఉద్యమములు క్రమశిక్షణలో ఉధృతతరచి చర్చలో పాల్గొను నాయకుల వాదనకు బలాన్ని యివ్వాలని కోరారు.

సభకు 5 వేల మంది హాజరైనారు. శ్రీయుత టి. మీనాక్షమూరి సందర్శనమర్పణతో సభ ముగిసినది.

తెలంగాణాతో మామూలుగా వాణిజ్యం: కేంద్ర కార్యాచరణ సమితి తీర్మానం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 12 : కేంద్ర కార్యాచరణ సమితి ఇటీవల లుప్తులు జరిపిన సమావేశంలో ఒక తీర్మానం ఆమోదిస్తూ తెలంగాణాతో మామూలు వాణిజ్యాన్ని సడుపు దానికి ఆంధ్ర సరకారులు అనుమతి యివ్వాలని అభిప్రాయపడింది.

భారీ మొత్తంలో బియ్యం అక్రమంగా రవాణా అవుతున్న దృష్ట్యా వాణిజ్య పరంగా నిర్ణయాన్ని పునరాలోచించమని స్థానిక కార్యాచరణ సమితి కేంద్ర కార్యాచరణ సమితికి విజ్ఞప్తి చేసింది.

తాడేపల్లిగూడెంలో ప్రత్యేకాంధ్ర సాధనకై నిరాహారదీక్షలు, ఉరేగింపులు ఉధృతంగా కొనసాగుతున్నాయి. సమ్మె చేస్తున్న ఎన్.జి.వోలు కొనం ప్రభుత్వ డాక్టర్లు ఉచిత వైద్యాలయాలను నడుపుతున్నారు.

ప్రధాని నిర్లక్ష్య వైఖరివలనే ఆంధ్ర ప్రాంతంలో ప్రజలు యావత్తూ కదులుతున్నారు. ఇలాగే వదలివేసి మన్నట్లయితే ఏలూరు కార్యాచరణ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ మూలకల దేవేంద్రరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వ.వి.

చిలకలూరిపేటలో ఉపాధ్యాయుల సమ్మె

చిలకలూరిపేట, ఫిబ్రవరి 12: ఆంధ్ర ఉపాధ్యాయుల కార్యాచరణ సంఘం పిలుపునందుకొని ఈ పట్టణంలోని ప్రాథమిక, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు యావన్మంది సమ్మె చేస్తున్నారు.

కాకినాడలో పోలీసు కాల్పులు

న్యాయవాదులచే దర్యాప్తు సంఘం ఏర్పాటు

రాజమండ్రి, ఫిబ్రవరి 12: ఉచిత న్యాయ శాస్త్ర సలహా, పరిశోధన, పౌర హక్కుల సంఘం కార్యవర్గం ఈ మధ్య సమావేశమై కాకినాడలో గత నెల 23 వ తేదీన జరిగిన పోలీసు కాల్పులను ఖండించి, మృత వీరులకు జోహార్లు అర్పించింది.

ఈ సంఘటనపై విచారణ జరిపి సంఘం అధ్యక్షునికి నివేదిక సమర్పించడానికి ఈ క్రింది వారితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. కాకినాడ ఉచిత న్యాయ శాస్త్ర సలహా, పౌర హక్కుల సంఘం కార్యదర్శి శ్రీ పోలాప్రగడ కృష్ణారావు, శ్రీ ఎం. చిట్టిన్న కాకినాడ న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీ సి. సీతారామయ్య, రాజమండ్రి ఉచిత న్యాయ సలహా పౌర హక్కుల సంఘానికి చెందిన పౌర స్వాతంత్ర్య విభాగం కార్యదర్శి శ్రీ ఎస్. గంగాధర రావారావు. (స్వ.వి.)



నేడే విడుదల!

విజయవాడ ... మేనక (A.C.) లో

*

మరల విడుదలయిన

ప్రతి కేంద్రములోను

రికార్డు కలెక్షన్లు సృష్టిస్తున్న

గొప్ప క్రైమ్‌చిత్రం!

ఆంధ్రపత్రిక చందా వివరాలు

విజయవాడఎడిషన్ మాత్రం (అదివారపువంకితోనూ)

	పేపరుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సరపు చందా	64·50	73·00
అర్ధ సంవత్సరం	32·25	36·50
3 నెలల చందా	16·50	18·25
నెల చందా	5·50	6·25

హైదరాబాదువెళ్లే సరుకులు ఆపవద్దు

ఆంధ్రసేన విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 12 : హైదరాబాదుకు లారీలలో వెళ్లే అత్యవసర సరుకులు ఆపవద్దని ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ మాదల జానకిరాం, కార్యదర్శి శ్రీ ఎ. వి. ఎల్. నరసింహారావు, నెక్కంటి వెంకట్రామయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

హైదరాబాదులో 4 లక్షలమంది ఆంధ్ర ప్రాంతంవారు తమ నిత్యావసరవస్తువులకోసం ఆంధ్రప్రాంతంపై ఆధారపడతారని, ఆంధ్ర ప్రాంతంనుండి వెళ్లే బియ్యం, కూరగాయలు పాలు, ఎక్కువభాగం ఆంధ్రులే కొంటూ ఉంటారని, ఈ నిత్యావసర సరుకులు వెళ్లకుండా నిరోధిస్తే హైదరాబాదులోని ఆంధ్ర సోదరులను అవస్థలపాలు చేయడమే అవుతుందని వీరు తమ ప్రకటనలో హెచ్చరించారు. మామూలుగా హైదరాబాదులో కిలో 1.50 అమ్మే బియ్యం ఇంగోజు కిలో రు. 5 వరకు అమ్ముతున్నవని, ఇలా హెచ్చు ధరలకు అక్కడి ఆంధ్ర సోదరులు కొనాలంటే ఎంత అవస్థపడాలో ఆలోచించవలసినదనే ఉద్యమంలో పాల్గొనే కార్యకర్తలు ముఖ్యంగా జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, మాచర్ల, కర్నూలు, మార్కాపురం కార్యకర్తలకు వీరు విజ్ఞప్తి చేశారు.

ఏలూరులో సి.ఆర్.పి. దౌర్జన్యాలు: జిల్లా న్యాయవాద సంఘం విమర్శ

ఏలూరు, ఫిబ్రవరి 12: ఏలూరులో ఇటీవల పోలీసు, సి.ఆర్.పి. దౌర్జన్య చర్యలను, దమనకాండను పట్టిన గోదావరి జిల్లా న్యాయవాదుల సంఘం సమాజ్య కార్యదర్శి శ్రీ పుప్పు రామారావు తీవ్రంగా నిరసిస్తూ, అహింసా పద్ధతులను అవలంబించాలని ఒక పంక ప్రచారం చేస్తూ, వేరొకవంక హింసాత్మక చర్యలతో ప్రాణాలను బలిగొనడం తెలిపారు.

ప్రభుత్వ దమననీతికి ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. ఇలాంటి బెదిరింపుల వల్ల ఉద్యమం మరింత ఒలపడ తుందని కేంద్ర ప్రభుత్వం గుర్తించడం శ్రేయస్కరం అన్నారు.

ఏలూరులోను, ఇతరత్ర ప్రాంతాలలోను మరణించినవారి కుటుంబాలకు, క్షతగాత్రులకు శ్రీ రామారావు సానుభూతి తెలిపారు.

గొప్ప తగ్గింపు అమ్మకము

ఇప్పుడు మీ మీ ఇష్టం లాగ అమ్మకం మీ ఇష్టం
లభ్యమయ్యే మరియు శ్రేష్ఠమైన రకముల
అనగా పట్టు మరియు వివాహపు ఎంబ్రాయిడరీ పీరలపై

10% వరకు న్యాయమైన తగ్గింపు

పైలాట్ జార్జెట్ పీర	.... ఒకటి	రు. 25.00
ఫ్యాన్సీ షిఫాన్ పీర లక్క మాలలు	.... ఒకటి	రు. 45.00
స్టైలిష్ 644 స్టైల్ లోజ్ పీర	.... ఒకటి	రు. 42.50
మోడరన్ ఆర్ట్ పీర	.... ఒకటి	రు. 32.50
గ్వాలియర్ పాంట్ నిడుపు (ఇంచోల్) 1.10 మీటర్	.... ఒకటి	రు. 39.75
గ్వాలియర్ పాంట్ నిడుపు (గోల్డ్ మీటర్) 1.10 మీటర్	.... ఒకటి	రు. 59.50
గ్వాలియర్ పాంట్ నిడుపు (రాయల్) 1.10 మీటర్	.... ఒకటి	రు. 46.30
గ్వాలియర్ పాంట్ నిడుపు (రెడియం) 1.10 మీటర్	.... ఒకటి	రు. 59.60
గ్వాలియర్ పాంట్ నిడుపు (సెల్‌లైజర్) 1.10 మీటర్	.... ఒకటి	రు. 68.50

ఇంకా 1000 కి మించిన ఇతర మోడలు గలవు

శేషారావ్స్

31/32, రత్నా బజారు, విజయవాడ-3. ఫోన్: 32195.

మరియు బి. శేషారావ్ బ్రదర్స్,

254, ఎస్. ఎస్. ఎ. రోడ్ రోడ్, విజయవాడ-1. ఫోన్ : 33585

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

ఫిబ్రవరి 15 నుండి ఆంధ్ర దేశంలో అన్ని ముఖ్య కేంద్రములలో విడుదల